తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

Epaper : WWW.tharangalu.comEpa

ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
12 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 39
పేజీలు : 10
వెల రూ.5.00

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# ఆదాయ లక్ష్యాలను చేరుకోవాల్సిందే



- గత ఆర్థిక సంవత్సరాన్ని మించి రాబడులు రాబట్టాలి
- రాబడి కోసం ప్రతి విభాగం కఠినంగా ఉండాల్సిందే
- ప్రధాన శాఖలన్నీ ఆదాయం వసూళ్లలో ముందుండాలి
- ఆదాయం తెచ్చే శాఖలపై సిఎం రేవంత్ సమీక్ష





**తరంగాలు హైదరాబాద్,**

రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సాధించిన పురోగతిని బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆదాయం తెచ్చి పెట్టే వనరులపై, పన్నుల వసూళ్లపైన అధికారులు నిక్కచ్చిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునర్ వ్యవస్థీకరించుకోవాలని, ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్,

-మిగతా 2 లో

## మహానగరానికి ఏమైంది...?

### అదుపుతప్పిన శాంతిభద్రతలు


- కుప్పకూలుతున్న రియల్ రంగం
- పాతకశీర్షికల్లో వార్తలు వస్తున్నా లేని చలనం
- రేవంత్ ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం



**తరంగాలు హైదరాబాద్,**

ఈ మహానగరానికి ఏమైంది అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. రియల్ రంగం కుప్పకూలిపోతుండగా, శాంతిభద్రతలు అదుపు తప్పాయని అన్నారు. ప్రముఖ పత్రికలు కూడా ఈ నగరానికి ఏమైందని ప్రముఖంగా వార్తలు రాస్తున్నాయంటే నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని అర్థమని వివరించారు. పరిపాలనా అనుభవం లేని నాయకత్వం ఎలా ఉంటుందో హైదరాబాద్ నుంచి తెలంగాణ పల్లెటూరు వరకూ అంతటా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'బ్రాండ్ హైదరాబాద్' ఎందుకు మసకబారుతోంది . విశ్వనగరంగా ఎదుగుతున్న వేళ.. ఎందుకింత కళ కోల్పోతోందని సగటు హైదరాబాదీకి అనిపిస్తుందని

-మిగతా 2 లో



## మిస్టర్ తెలంగాణ టైటిల్ విజేత దుర్మరణం

–రోడ్డు ప్రమాదంలో మరణించిన సోహైల్

**సిద్దిపేట,**

'మిస్టర్ తెలంగాణ' టైటిల్ విజేత, ప్రముఖ బాడీ బిల్డర్ మహ్మద్ సోహైల్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. బైక్ పై వేగంగా దూసుకెళుతూ అదుపుతప్పి ఆటోను ఢీ కొట్టాడు. దీంతో తీవ్రగాయాలపాలైన సోహైల్‌ను స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోహైల్ చనిపోయాడని వైద్యులు ప్రకటించారు. బాడీ బిల్డర్ గా పలు ఛాంపియన్

-మిగతా 2 లో



## నిజమైన రైతులకే సహాయం

- పకడ్బందీగా పథకం అమలుకు చర్యలు
- సలహాలను సేకరించిన కేబినెట్ సబ్ కమిటీ
- ఉమ్మడి ఆదిలాబాద్‌లో పర్యటించిన మంత్రులు
- రైతుల అభిప్రాయాల మేరకు రైతుభరోసా అందిస్తామన్న భట్టి

**తరంగాలు -ఆదిలాబాద్,**

క్షేత్రస్థాయిలో రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి పూర్తిస్థాయి మార్గదర్శకాలతో 'రైతుభరోసా' పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో రైతు భరోసా విధివిధానాల ఖరారుపై ఉమ్మడి అదిలాబాద్ జిల్లా రైతుల నుండి అభిప్రాయాలు, సలహాలను కేబినెట్ సబ్ కమిటీ సేకరించింది. కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు

-మిగతా 2 లో



## 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- వివిధ శాఖల అధికారులతో స్పీకర్ సమీక్ష
- బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సర్కార్ సన్నాహాలు
- ఇప్పటికే బడ్జెట్‌పై భట్టి వరుస సమీక్షలు
- బిఆర్ఎస్ నేతలు భ్రమల నుంచి బయట పడాలి:శ్రీధర్

**హైదరాబాద్,- తరంగాలు**

ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్‌తో పాటు ప్రభుత్వ విప్‌లు

-మిగతా 2 లో



## పేమ వివాహం కాదన్నందుకు అక్కసు

–దంపతులను దారుణంగా హత్య చేసిన దుండగుడు
–నిందితుడి కోసం పోలీసులు ముమ్మర గాలింపు

**వరంగల్,**

వరంగల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ప్రేమ వివాహాన్ని కాదన్నందుకు ఓ యువకుడు ఉన్మాదిగా మారి యువతి తల్లిదండ్రులను హతమార్చాడు. ఈ ఘటన చెన్నారావుపేట

-మిగతా 2 లో




## ఎర్రదొంగలను వదిలేది లేదు

- తిరుమలలో ఇక భక్తులదే రాజ్యం
- దేవుడిని టచ్ చేశారు...ఫలితం అనుభవించారు

**తిరుమల,**శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు స్వామివారికి నిత్యం సేవ చేసే రాజ్యం వచ్చిందని చెప్పారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం

-మిగతా 2 లో

## వైకాపా పాలనతో రాష్ట్రం దివాలా



- డబ్బుల్లేని దుర్భర పరిస్థితి నెలకొంది
- ఉత్తరాంధ్రను దోచుకున్న జగన్
- రాష్ట్రం నిలదొక్కుకునేలా చేస్తా
- పోలవరం ఎడమకాలువ పనుల పరిశీలన
- విశాఖ ఉక్కును కాపాడుకకుంటామన్న చంద్రబాబు

**తరంగాలు -అనకాపల్లి,** వైకాపా పాలనతో రాష్ట్రం మొత్తం దివాలా తీసిందని.. డబ్బుల్లేని పరిస్థితి నెలకొందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని మోదీని కలిసి రాష్ట్ర పరిస్థితి వివరించినట్లు సీఎం తెలిపారు. భగవంతుడు ఇచ్చిన శక్తితో ప్రజల రుణం తీర్చుకుంటానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు నిలవాలి..

-మిగతా 2 లో

## మహానగరానికి ఏమైంది...?

(మొదటి తరువాయి)

కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ ను ప్రేమించే ప్రతిఒక్కరిలో ఇదే ఆవేదన ఉందని తెలిపారు. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న నగరంలో వరుస హత్యలు.. అంతరాష్ట్ర ముఠాలు పెరిగిపోతున్నాయని,పేట్రేగిపోతున్న అన్నారు. రాజధాని హైదరాబాద్‌లో శాంతి లేదని.. నగర ప్రజల జీవితాలకు భద్రత లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం గారు స్వయంగా పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వస్తున్నా.. పోలీసింగ్‌పై కమాండ్ ఏది అని ప్రశ్నించారు. క్షీణిస్తున్న శాంతిభద్రతలపై కంట్రోల్ ఏది అని నిలదీశారు. ఓవైపు.. కుప్పకూలిన రియల్ ఎస్టేట్ రంగం.. పరిపాలనా వైఫల్యాన్ని వేలెత్తి చూపుతోందని తెలిపారు. మరోవైపు.. పడగవిప్పిన హత్యల సంస్కృతి.. ప్రతి కుటుంబంలో వణుకు పుట్టిస్తోందన్నారు. ఇంకోవైపు.. తరలిపోతున్న పెట్టుబడుల పర్వం.. యువత ఉపాధి అవకాశాల్ని దెబ్బతీస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పవర్ లోకి రాగానే గడియ గడియకు ఏమిటీ.. పవర్ కట్ అని కేటీఆర్ ప్రశ్నించారు. సేఫ్ సిటీగా ఉన్న మహానగరంలో క్రైమ్ రేట్ ఎందుకు పెరిగిపోతుందని నిలదీశారు. ఇదేనా మీరు తెస్తానన్న మార్పు అని మండిపడ్డారు. విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి.. పదేళ్లు కష్టపడి పునాదులు వేస్తే.. అధికారంలోకి రాగానే ఆగం చేస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంతో పోటీపడే నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రగతికి అర్ధాంతరంగా బ్రేకులు వేస్తే ఎలా ?? దేశ రాజధాని చుట్టూ.. రాజకీయ చక్కర్లు కొట్టడంపై ఉన్న శ్రద్ధ.. చిక్కుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర రాజధానిపై లేకపోతే ఎలా ?? అని మండిపడ్డారు. హైదరాబాద్ అంటే.. కేవలం రాజధాని కాదు..తెలంగాణ ఎకనమిక్ ఇంజన్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకనైనా.. కాంగ్రెస్ సర్కారు మేల్కొనకపోతే.. మన హైదరాబాద్ దెబ్బతింటే.. యావత్ దేశానికి కూడా నష్టమని కెటిఆర్ తెలిపారు.

## మిస్టర్ తెలంగాణ టైటిల్ విజేత దుర్మరణం

(మొదటి తరువాయి)

షిప్ లు గెల్చుకున్న సోహైల్ వయసు కేవలం 23 ఏళ్లు మాత్రమే. తన కెరీర్‌లో సిద్దిపేట్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర, సౌతిండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లను సొంతం చేసుకున్నాడు. చిన్న వయసులోనే సోహైల్ 'మిస్టర్ తెలంగాణ' టైటిల్ ను గెల్చుకున్నాడు. చిన్నవయసులోనే సోహైల్ చనిపోవడంపై సిద్దిపేట వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి తరువాయి)

రామచంద్ర నాయక్, ఆది శ్రీనివాస్‌తో పాటు పలువురు హాజరయ్యారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఆర్థికాంశాల గురించి మంత్రి జూపల్లికృష్ణారావు గురువారం సమీక్షించారు. ఉదయం 11 గంటలకు సమీక్ష ప్రారంభం కాగా, సాయంత్రం వరకు కొనసాగింది. ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కానీ ఎన్ని రోజులు జరుగుతాయనే విషయంపై స్పష్టత రాలేదు. ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అలాగే.. ముఖ్యమైన రైతు భరోసా పథకంపైనా కీలకమైన చర్చ జరిగే అవకాశం ఉన్నది. అసెంబ్లీలో చర్చించిన తర్వాత విధివిధానాలపై నిర్ణయానికి వస్తామని ఇది వరకే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అలాగే, జాబ్ క్యాలెండర్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం సమావేశాల్లో ప్రకటించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఈనెల 23 న కేంద్ర బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. అందులో రాష్ట్రానికి కేటాయింపులను బట్టి పూర్తి స్థాయి బడ్జెట్ ను కాంగ్రెస్ సర్కార్ ప్రవేశ పెట్టనుంది. ఈనెల 25 లేదా 26న రాష్ట్ర పూర్తి స్థాయి వార్షిక బ్జడెట్ ను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఈసారి జరిగే సమావేశాల్లో రైతు భరోసా, రైతు రుణమాఫీ లాంటి అంశాలపై వాడి వేడి చర్చ జరగనుంది. కొత్త ఆర్వోఆర్ చట్టం, తెలంగాణ చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పులపై కూడా చర్చ జరగనుంది.

## పేమ వివాహం కాదన్నందుకు అక్కసు

(మొదటి తరువాయి)



మండలం పదహారు చింతల తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బానోతు శ్రీనివాస్(45), బానోతు సుగుణ (40) దంపతులు పదహారు చింతల తండాలో నివాసముంటున్నారు. వారి కుమార్తె దీపికను గుండెంగ గ్రామానికి చెందిన బన్నీ అనే యువకుడు గత నవంబర్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. జనవరిలో యువతి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఇరువర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చి ఆ యువతిని తల్లిదండ్రులతో పంపించారు. అప్పటి నుంచి యువతి ఇంటి వద్దే ఉంటూ హనుమకొండలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారనే సమాచారంతో బన్నీ ఉన్మాదిగా మారాడు. గురువారం తెల్లవారుజామున పదునైన ఆయుధంతో ఇంటి ముందు నిద్రిస్తున్న శ్రీనివాస్, సుగుణ దంపతులపై దాడికి పాల్పడ్డాడు. సుగుణ అక్కడి కక్కడే మృతిచెందగా.. శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబసభ్యులు నర్సంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ మృతిచెందాడు. ఈ ఘటనలో దీపిక, ఆమె సోదరుడు మదన్‌లాల్ కూడా గాయపడ్డారు. వారిని మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, నెక్కొండ సీఐ చంద్రమోహన్ పర్యవేక్షణలో చెన్నారావు, గూడూరు, నెక్కొండ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గ్రామంలో బందోబస్తు నిర్వహించారు. ఇదిలావుంటే నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. హత్యకు గురైన వారి శవాలకు నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్లో పోస్ట్ మార్టం కోసం తీసుకుని వచ్చారు. దీంతో మార్చురీ దగ్గరకు బంధువులు భారీగా చేరుకున్నారు. అవాంఛీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు.

# ఆదాయ లక్ష్యాలను చేరుకోవాల్సిందే

(మొదటి తరువాయి)

స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సచివాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు. ఎంచుకున్న వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఓటాన్ అకౌంట్ బ్జడెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకా నెలా మంత్లీ టా÷-గ్గ÷ట్ ను నిర్దేశిరచుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి నెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై తాను సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతి శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశ మవుతారని చెప్పారు. ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయం పెంచుకునే చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. పెట్రోలు, డీజిల్ పై వాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను సూచించారు. ఎన్నికలప్పుడు మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశముందని చర్చ జరిగింది. డిస్టిలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని, గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుంటాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇసుక, ఖనిజ వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగించేందుకు పరిమిత కాలం పన్ను సబ్సిడీ అమలైందని, తిరిగి పన్ను వసూలు చేయటం ద్వారా వాహనాల అమ్మకాలపై ఏమైనా ప్రభావం పడిందా.. అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# నిజమైన రైతులకే సహాయం

(మొదటి తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో కీలకమైన రైతు భరోసా పథకాన్ని ప్రజాక్షేత్రంలో రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేసి తీరుతుందన్నారు. అన్ని జిల్లాల్లో కేబినెట్ సబ్ కమిటీ పర్యటించి ప్రజా క్షేత్రంలో అభిప్రాయాలు సేకరించి ఈ అసెంబ్లీలో నివేదిక పొందుపరుస్తామని అన్నారు. పంట పెట్టుబడి సాయం కోసం అందించే రైతు భరోసా పేద బడుగు వర్గాలకు న్యాయం చేసేదిగా ఉండాలని విజ్ఞప్తులు వస్తున్నాయని అన్నారు. రైతు భరోసా సాయంపై ఇప్పటివరకు ఎలాంటి పరిమితులు ఖరారు కాలేదని, గ్రామం యూనిట్‌గా తీసుకోవాలని ఎక్కువ మంది రైతులు సూచిస్తున్నారని పేర్కొన్నారు. పోడు రైతులకు సర్కారు సాయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం అందించే పంట పెట్టుబడి సాయం రాష్ట్ర ఆర్థిక భారం దృష్ట్యా పెద్ద రైతులకు పక్కనపెట్టి పేద, దళిత గిరిజన రైతులకు అందించాలని పలువురు రైతులు కోరారు. మెస్రం జంగు అనే గిరిజన రైతు మాట్లాడుతూ.. వర్షాధారంపైనే తాము పంట సాగు చేస్తున్నామని, ఖర్చులు పోను ఏమీ మిగలడం లేదన్నారు. కౌలు రైతులకు కూడా సగం వంతు, మిగిలిన సగం ఆర్థిక సాయం పట్టా రైతులకు అందించాలని అన్నారు. వెనుకబడిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పది ఎకరాల సాగు చేసే రైతులందరికీ తప్పకుండా రైతు భరోసా వర్తింపజేయాలని కోరారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సర్కారు పంటల సాయం నిలుపుదల చేయాలని, రియల్ ఎస్టేట్ భూములు, సాగుకు పనికిరాని బీడు భూములకు కూడా పంటల పెట్టుబడి సాయాన్ని ఆపివేయాలని ప్రకాష్, గుణవంతు అనే రైతులు కోరారు.ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించండని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. ల్గ÷తులకు విపత్తు సమయంలో పరిహారం అందించే ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, రైతుల ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. బడా పారిశ్రామికవేత్తలకు, మూడు పంటలు సాగు చేసే పెద్ద రైతులకు పంట పెట్టుబడి సాయం అందించకుండా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని 10 ఎకరాలు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరారు. బడ్జెట్లో 20 శాతం నిధులు ఉమ్మడి ఆదిలాబాద్‌కు కేటాయించాలి.. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కోరారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో 80 శాతం రైతులు వర్షాధారంపైనే పంటలు సాగు చేసి నష్టపోతున్నారని, ఈ జిల్లాకు ప్రభుత్వం స్పెషల్ ప్యాకేజీ అమలు చేయాలని అన్నారు. బడ్జెట్లో ఎక్కువ మొత్తం నిధులు ఖమ్మం జిల్లాకు వెళ్తున్నాయని చలోక్తిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ముందు వరుసలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకంగా 20శాతం నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు. అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఈ పథకం అమలులో రైతులు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించేందుకే ఉమ్మడి జిల్లాల సూచనలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు చెప్పారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ.. అన్ని వర్గాల రైతులను ఆదుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధు పథకంతో చేరువయ్యారని, ఈ పథకంలో ఆంక్షలు విధించవద్దని కోరారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార మాట్లాడుతూ.. రైతులకు పంటల పెట్టుబడి సాయం కింద రైతుభరోసా ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామన్నారు.

## ఎర్రదొంగలను వదిలేది లేదు

(మొదటి తరువాయి)

ఆయన మాట్లాడారు. తన పుట్టినరోజు సందర్భంగా బండి సంజయ్ శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ నేపథ్యంలో వైసీపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు బండి. తిరుమలలో శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు దిగిపోయారని అన్నారు. ఎర్రచందనం పేరుతో జాతీయ సంపదను పూర్తిగా కొల్లగొట్టారని మండిపడ్డారు. స్వామివారిని టచ్ చేశారు కాబట్టే ఘోరంగా ఓడిపోయారని అన్నారు. దేవుడి ఆస్తులను దోచుకొని తింటే ఎవ్వరికైనా ఇలాంటి గతే పడుతుందని అన్నారు. జగన్ హయాంలో టీటీడీ రాజకీయ నిరుద్యోగులకు పునరావాస కేంద్రంగా మారిందని బండి ఫైర్ అయ్యారు. ఎర్రచదనం దొంగలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. నయవంచ కులు పోయి, స్వామి వారికి నిత్యం సేవ చేసే సేవకులు వచ్చారని అన్నారు. ఏపీలో గత వైకాపా ప్రభుత్వ పాలకులు వీరప్పన్ వారసులని అభివర్ణించారు. ఎర్రచందనం పేరుతో జాతీయ సంపదను దోచుకున్నారు. ఆ డబ్బుతో రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారు. ఎర్రచందనం దొంగలను వదిలిపెట్టేదే లేదని ఈ సందర్భంగా కేంద్రమంత్రి హెచ్చరించారు. గత అరాచక ప్రభుత్వంలో స్వామివారి నిధులను పక్కదారి పట్టించి తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. శేషాచలం కొండల్లో ఎర్రచందనం దోపిడీపై నివేదిక కోరతాం. దాని ఆధారంగా జాతీయ సంపదను దోచుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం అని వెల్లడించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై గతంలోనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, తిరుపతి భాజపా నాయకులు అనేక పోరాటాలు చేశారు. కొండ మీద అరాచక పాలన ముగిసింది. ఇన్నాళ్లు భక్తులు ఎదుర్కొన్న సమస్యలు తొలగి పరిస్థితులు చక్కబడ్డాయి. స్వామివారి ఆస్తుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటాం. నరేంద్ర మోదీ దేశాన్ని విశ్వగురువుగా చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయన సారథ్యంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతోందని బండి సంజయ్ అన్నారు.

## వైకాపా పాలనతో రాష్ట్రం దివాలా

(మొదటి తరువాయి)

రాష్ట్రం నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. అరాచకాలు చేసే వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా అనకాపల్లి జిల్లా దార్లపూడిలో పోలవరం ఎడమ కాలువను ఆయన పరిశీలించారు. అంతకుముందు దానికి సంబంధించిన ఫొటో ప్రదర్శనను తిలకించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాలువను పరిశీలించిన అనంతరం అక్కడి ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేస్తే ఈ జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రం నిలదొక్కుకునేందుకు తన బాధ్యతను నెరవేరుస్తానని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారు తెదేపా హయాంలోనే పోలవరం 72 శాతం పూర్తిచేశాం. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టును గోదావరిలో కలిపేసింది. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో ప్రతి ఎకరాకూ నీరందుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తికి రూ.800 కోట్లు ఖర్చవుతుంది. దీని ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుంది. టెండర్లు పిలిచి వీలైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తిచేస్తాం. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 2500 క్యూసెక్కుల నీటిని తీసుకుని రావొచ్చు. గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు రావాలి. ఈ జిల్లాకు సాగునీరందిస్తే నా జన్మ సార్థకం అవుతుందన్నారు. ఇకపోతే ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచుకున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు వంశధార వరకు వెళ్తుంది. గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా నదులను అనుసంధానం చేయాలి. దాంతో రాష్ట్రంలో కరవు లేకుండా చేస్తాం. అనకాపల్లి జిల్లాలో 3 చక్కెర కర్మాగారాలను పడకేసే పరిస్థితికి తీసుకొచ్చారు. రైతులకు న్యాయం చేయడం ఎన్డీయే కూటమి కర్తవ్యం. అబద్ధాలు చెప్పే నేతల వ్యాఖ్యలు ఎప్పటికప్పుడు ఖండించాలి. కరడుగట్టిన ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచుకున్నారు. ప్రజల భూములన్నీ కొట్టేయాలనుకున్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తున్నాం.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని చంద్రబాబు వివరించారు.

# నేను నా మిర్యాలగూడ పట్టణ పారిశుధ్య స్వచ్ఛంద కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి








**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పట్టణ పారిశుధ్య స్వచ్ఛంద కార్యక్రమం పలు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి నుంచి ప్రారంభించడం జరిగింది... ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేను నా మిర్యాలగూడ అని ప్రతిఒక్క మిర్యాలగూడ వాసి గర్వంగా చెప్పుకునే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గాన్ని తీర్చి దిద్దాలి అనే లక్ష్యంతో మొదట పట్టణ పారిశుధ్య కార్యక్రమాన్ని తీసుకోవడం జరుగుతుంది.. ఈ కార్యక్రమం ఎంచుకోవడానికి ముఖ్య ఉద్దేశం వర్షాకాలంలో డ్రైనేజ్ ల మూలాన దోమలు అధికమై ప్రజలు విష రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి వాటిని నియంత్రించాలి అనే ఉద్దేశంతో మొదట ఈ పట్టణ పారిశుధ్య స్వచ్ఛంద కార్యక్రమం ఎంచుకోవడం జరిగింది... ఇదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా కూడా నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పలు స్వచ్ఛంధ కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలు మన మిర్యాలగూడ వైపు చూసే విధంగా చేయాలి అనేది మా యొక్క ప్రథమ లక్ష్యం దానికి అధికారుల, ప్రజల సహకారం కూడా చాలా అవసరం మనం అందరం కలసి కట్టుగా, బాధ్యతగా పనిచేస్తూ ఉంటే మన నియోజకవర్గం పారిశుద్ధ్యంలో, విద్యలో, వైద్యంలో, సామాజిక న్యాయంలో ముందు ఉండే అవకాశం ఉంటుంది అని అన్నారు.... ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్వచ్ఛందంగా వచ్చిన లయన్స్ క్లబ్ వారికి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారికి, హెల్త్ డిపార్ట్మెంట్ వారికి, పోలీస్ డిపార్ట్ మెంట్ వారికి, పారిశుధ్య కార్మికులకు , రెవెన్యూ డిపార్ట్ మెంట్ వారికి, జనయేత్రీ ఫౌండేషన్ వారికి, ఫోటో గ్రాఫర్స్ యునియన్ వారికి , కాంగ్రెస్ నాయకులకు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్‌లి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.... అనంతరం గురువారం కార్యక్రమంలో భాగంగా 12 వార్డులలో ఈ కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగుతుంది అని అన్నారు.. ప్రతిఒక్కరూ వారి వారి వార్డులలో పాల్గొనాలని పిలుపునిచ్చారు... -మాటలు చెప్పడమే కాకుండా..తాను ఆచరిస్తానంటూ పారిశుధ్య కార్మికుడి అవతారమెత్తిన ఎమ్మెల్యే, పలు వార్డ్ లలో పారిశుధ్య కార్మికులతో డ్రైనేజ్ లు శుభ్రం చేశారు.. ప్రజలిచ్చిన ఐదేళ్ల అవకాశాన్ని రాజకీయ నాయకుడిగా కాకుండా..ప్రజా సేవకుడిగా మిర్యాలగూడ అభివృద్ధి కోసం పని చేస్తా అని అన్నారు..

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో జడ్.పి.హెచ్.ఎస్ జఫర్గడ్ లో పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ ఎంఎన్ఓ పర్వేజ్ ,జెడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం జి పద్మ హిమాయత్ నగర్ హెచ్ఎం మంగు జయప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ కు ఉన్నత పాఠశాల నుండి 12 మంది హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులలో కమిటీ న్యాయ నిర్ణేతల ఆధ్వర్యంలో విజేతలను ఎంపిక చేసి,ఎంపికైన విద్యార్థుల వివరాలు జడ్పీహెచ్ఎస్ కూనూరు నుండి టీ కేజియా మొదటి బహుమతి మరియు జెడ్ పి హెచ్ ఎస్, తిమ్మంపేట నుండి ఏం సృజన నైన్త్ క్లాస్ ద్వితీయ బహుమతి గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు పుట్ట స్వామి, ఏం బాబు, పి టి ఐ లు సి హెచ్ అనిల్, హరి ప్రసాద్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ విష్ణును సన్మానించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :**

ప్రపంచ జనాభా దినోత్సవం సరైన సమయంలో గర్భదారణ, గర్భముల మధ్య అంతరము తల్లి బిడ్డలకు క్షేమదాయకొం పురస్కరించుకుని జనగామ జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ పాల్గొని ఉత్తమ సేవలు అందించినందుకు గాను జఫర్గఢ్ ప్రాథమిక ఆరోగ్య కేంధ్రం డా.విష్ణు కొడారి ని ప్రశంసా పత్రము తో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఏం హెచ్ఓ డా.హరీష్ రాజ్ ,ప్రోగ్రామ్ ఆఫీసర్ కుటుంబ నియంత్రణ,డా.శ్రీదేవి డిఐ వో డాక్టర్ మహేందర్,పి ఓ ఏం సి ఎచ్ డా.రవీందర్ గౌడ్,డి సి ఎచ్ ఎస్ డా.సుగుణాకర్ రాజ్జి,పిఎల్ క్యాంపు సర్జన్లు డా.గోపాల్ రావు (ప్రిన్సిపల్) , డా.శకుంతలడా.అశోక్, డా.అశోక్, డా.కరుణాకరాజు,డా.శ్రీతేజ , ఆషాలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్

### -సన్మానించిన గౌడ కంఠం జాతీయ మాస పత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠమ్ జాతీయ మాస పత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్ బీసీ కార్పోరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా నోముల సిద్దూ గౌడ్ మాట్లాడుతూ బీసీ కార్పోరేషన్ ద్వారా బీసీలను ఆదుకోవాలని ప్రభుత్వ పథకాలల్లో బీసీలకు పెద్ద పీట వేయాలని కోరారు . బీసీలకు అండగా ఉండాలని అన్నారు

## మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన జెడి



**తరంగాలు ప్రతినిధి/**

జఫర్గడ్ :స్థానిక మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను మోడల్ స్కూల్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనగామ జిల్లా మోడల్ స్కూల్స్ సందర్శనలో భాగంగా గురువారం జాఫర్గడ్ మోడల్ స్కూల్ ని సందర్శించారు. ఉదయం పాఠశాల ప్రారంభించక ముందే ఉదయం 9:20 ని..లకే జే.డి. సరోజినీ దేవి అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏ. ఎం. ఓ. మంజరి సందర్శించారు. 2024-25 ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల అవలంబిస్తున్న ప్రణాళికల గురించి వివరించారు. ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిశుభ్రత, వంటి పలు విషయాలు పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల బోధన ప్రణాళికలు, లెసన్ ప్లాన్స్, టీచింగ్ డైరీస్, వార్షిక ప్రణాళికలు,యఫ్ ఏ పరీక్షల నిర్వహణ వంటి అంశాలపై సూక్ష్మంగా చర్చించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు తెలియజేశారు. ప్రత్యేకించి పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా కలిసి మాట్లాడారు. చివరగా మోడల్ స్కూల్ పని విధానాన్ని అభినందించి ఇంకా మెరుగ్గా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డి శ్రీకాంత్ ఉపాధ్యాయ బృందం జే.డి. ఏ.ఎం.ఓ కృతజ్ఞతలు తెలియజేశారు

## చంద్రబాబు గురించి జగ్గారెడ్డి ,నిరంజన్ రెడ్డి, విజయశాంతి నోరు జారితే బాగోదు

### -టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు గౌడ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

పూటకో పార్టీ మార్చి పదవుల కోసం కక్కుర్తి పడే మీరు నిరంతరం ప్రజల కోసం పాటుపడే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు గౌడ్ హెచ్చరించారు పది సంవత్సరాలు కేసీఆర్ పరిపాలనలో గులాంగిరి చేసిన మీకు చంద్రబాబు పేరు వింటేనే మీకు భయమెందుకు వేస్తుందో నాకు అర్థం కావట్లేదు అంటే దీని బట్టి అర్థమేంటి టీడీపీ అన్నా చంద్రబాబు అన్నా మీకు జంకు పుడుతుంది ,జగ్గారెడ్డి నిరంజన్ రెడ్డి, విజయశాంతి చెప్పేది తెలుగుదేశం పార్టీ ఎక్కడో ఇటలీ నుంచి వేరే దేశం నుంచి రాలేదండి మా పార్టీ తెలుగు వాడి, పేద వాడి గుండెల నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ పేదల కోసం అనాడు సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళని నినాదంతో అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ, తెలంగాణ గడ్డపై పురుడుపోసుకున్న పార్టీ మాది, మీరు అనుకున్నది వాస్తవం రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది తెలుగుదేశం పార్టీని చంద్రబాబును విమర్శించినోడి పరిస్థితులు చుస్తునాం తెలంగాణలో టిఆర్ఎస్ భూస్థాపితం అయిందంటే అది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల, ఉసురు, గోస,తగిలి,కెసిఆర్ నామరూపం లేకుండా పోయిందు,ఆంధ్రలో జగన్ పోయిండు, మీలాగా చిల్లర రాజకీయాలు చేసే వ్యక్తిత్వం మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు ది కాదు,ఈరోజు ఆయన గెలుపు నీతి నిజాయితీకి మంచితనానికి మారుపేరు, ఇకనైనా రాజకీయ నైతిక విలువలు తెలుసుకొని మర్యాదగా మెలగండి,లేదంటే టిడిపి కార్యకర్తలు తిరగబడితే మీరు అడ్రస్ లేకుండా పోతారన్నారు.

## మెరిట్ ఆధారంగానే పోస్టులు

### -జిల్లా ఉపాధి కల్పనాధికారిని వేల్పుల విజేత
### -పైరవీకారుల ఉచ్చులో నిరుద్యోగులు పడవద్దు

**పినపాక /తరంగాలు**

ప్రభుత్వం మెడికల్ కళాశాలలో 155 పోస్టుల భర్తీ కొరకై జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి మీ అందరికీ తెలిసిందే . దాని కొరకై 5000 మంది కి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.మెరిట్ ఆధారంగా పోస్టులు ఫిలప్ చేయడానికి సమాయత్తమవుతున్న సందర్భంలో సంబంధిత ఏజెన్సీ వారు పోస్టుల భర్తీ కి సంబంధించిన నోటిఫికేషన్ ను జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ చేయరాదని, తమ ఏజెన్సీ ద్వారానే పోస్టుల భర్తీ జరగాలని జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వేసిన నోటిఫికేషన్ ను సవాలు చేస్తూ హైకోర్టు కు వెళ్లడం జరిగినది.అయితే దానికి సంబంధించి ఇక్కడ జరిగిన పరిణామాలను ఎందుకు ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నోటిఫికేషన్ వేయవలసి వచ్చినదో దానికి కావలసిన పూర్తి సమాచారాన్ని మనం హైకోర్టుకు విన్నవించటం జరిగినది. దానిపై కోర్టు వారి ఆదేశం కోసం ఎదురు చూడటం జరుగుతుంది.ఏది ఏమైనప్పటికీ ఈ పోస్టులన్నీ



అభ్యర్థుల అర్హత ప్రతిభ ఆధారంగానే భర్తీ చేయడం జరుగుతుంది. ఇది అందరూ గమనించగలరు.అయితే ఈ పోస్టుల భర్తీ ఆలస్యం అవుతున్న దశ లో కొందరు నిరుద్యోగులను ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది...కావున నిరుద్యోగులు ఎవ్వరూ దళారుల మాటలు విని మోసపోవద్దని తెలియచేస్తున్నాను.ఈ పోస్టులు అన్నీ మెరిట్ ఆధారం గానే , వారి అర్హత ఆధారం గానే భర్తీ చేయబడతాయి.కావున డబ్బులు ఇస్తే ఉద్యోగం వస్తుందనే అపోహలో నిరుద్యోగులు మోసపోవద్దు.ఒకవేళ మేము కోర్టుకు వెళ్ళాము కాబట్టి పోస్టులు మేమే ఫిలప్ చేస్తాము అని ఏజెన్సీ వారు అభ్యర్థుల నుంచి డబ్బులు అడిగినా లేదా జిల్లా అధికారుల నుంచి పోస్టులు భర్తీ చేయడం జరుగుతుంది కాబట్టి మేము జిల్లా అధికారులతో మాట్లాడి మీకు పోస్ట్ ఇప్పిస్తాము , మాకు డబ్బులు ఇవ్వండి అని ఎవరైనా దళారులు అభ్యర్థులను సంప్రదించినా అస్సలు డబ్బులు ఇవ్వరాదు .అలా దళారులకు కానీ ,ఇతర వ్యక్తులకు గానీ డబ్బులు ఇచ్చి మోసపోవద్దని జిల్లా ఉపాధి కల్పనా అధికారిని శ్రీమతి వేల్పుల విజేత ఒక ప్రకటనలో కోరారు.. ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ లో కంప్లయింట్ చేయాలని తెలియచేసారు.ఒకవేళ ఎవరైనా నిరుద్యోగుల నుంచి ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకుంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ సందర్భంగా డబ్బులు తీసుకున్న వారినే కాకుండా డబ్బులు ఇచ్చిన వారు కూడా శిక్షార్హులే అని జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి శ్రీమతి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించడం జరిగింది.

# అక్రమ సెల్లర్ నిర్మాణాన్ని ఆపలేని అధికారం ఎందుకు




**-అక్రమమైన అధికారుల అండతో సక్రమంగా జరుగుతున్న పనులు**
**-రోజు విడిచి రోజు జోరుగా పనులు పట్టించుకోని అధికారులు**
**-జిల్లా కలెక్టర్ దృష్టికి అసలు అధికారులు తీసుకువెళ్లారా**

పినపాక /తరంగాలు

కొత్తగూడెం పట్టణం అభివృద్ధి చెందుతుంది అభివృద్ధిని సాకుగా చూపుతూ అక్రమ సెల్లర్ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం వారికి అండగా నిలుస్తూ వారికి అన్ని విధాల వెసులుబాటులు కల్పిస్తూ పనులు జోరుగా కొనసాగిస్తున్నారు. బస్టాండ్ సెంటర్లో మెయిన్ రోడ్డు మీదనే అక్రమ పద్ధతిలో అనుమతులు లేకుండానే అక్రమ సెల్లర్ నిర్మాణం జరుగుతుంది. ఈ విషయమై కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి ను కొత్తగూడెం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి ని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ని వివరణ కోరగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నిర్మిస్తున్న సెల్లార్ నిర్మాణానికి అనుమతులు లేవని అందరూ ముక్తకంఠంతో అంటున్నారే కానీ ఆపే అధికారం మరి ఎవరి దగ్గర ఉన్నది అర్థం కాని పరిస్థితి. కలెక్టర్ జితేష్ వి పాటిల్ దృష్టికి తీసుకు వెళ్తానని అనుమతి లేని నిర్మాణాలు చేపట్టవద్దని కొత్తగూడెం పురపాలక కార్యాలయంలో అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని సెల్లర్లకు ఎటువంటి అనుమతులు ఉండవని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది లేదని అంటున్నారు బాగానే ఉంది. ప్రతి ఒక్క అధికారి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఏ అధికారి కూడా సరియైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. బస్టాండు సెంటర్లో నిర్మిస్తున్న అక్రమ సెల్లర్ల నిర్మాణం ఉన్నత అధికారులకు సమాచారం అందించామని ఉన్నతాధికారుల ఆదేశాలు రాగానే వాటిని త్వరలోనే నిలుపుదల చేస్తామని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ గత వారంలో అన్నారు. మరి ఆదేశాలు ఎప్పుడూ మున్సిపల్ కార్యాలయానికి అందుతాయో తెల్వని పరిస్థితి. కొత్తగూడెం మున్సిపల్ లో మరి టిపిఓ ఎందుకు ఉన్నట్టు అర్థం కాని సమస్య. కట్టడాలు పూర్తయినాక నిలుపుదల చేసే ఆదేశాలువీరికి అందుతాయా అని పలువురు సందేహం వెలిబుచ్చుచున్నారు. నిత్యము బస్టాండు మెయిన్ రోడ్డులు రద్దీతో కిటకిటలాడుతుంటాయి. ఉన్న కొద్ది రోడ్డులోనే ఈ అక్రమ సెల్లర్ నిర్మాణదారులు కంకర ఇసుక రోడ్డు పక్కనే వేయడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారిపోయింది. ఆర్ అండ్ బి అధికారులైన రోడ్డు విషయంలో కల్పించుకుంటే బావుంటుంది.కొత్తగూడెం ప్రాంతంలో ఆర్థిక బలం అండబలం ఉంటే ఎలాంటి అక్రమ కట్టడాలైన కట్టవచ్చు అని ఇక్కడ జరుగుతున్న పరిణామాలను చూస్తే తెలిసిపోతుంది.వీరికి అడ్డుపడేవారు ఎవరు లేకపోవడం ఎవరైతే మాకేంటి మమ్మల్ని ఆపేది ఎవరు అన్న రీతిలో ప్రవర్తిస్తున్నారు. అధికారులకు తెలియకుండానే వారి అండదండలు లేకుండానే ఇంత తతంగం జరుగుతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ దగ్గరికి వచ్చినప్పుడే ఇలాంటి అక్రమ కట్టడాలను తిరస్కరిస్తే ఈ విధంగా కొత్తగూడెంలో విచ్చలవిడిగా అక్రమంగా బహులంతస్తులు వెలుస్తాయా. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఇది నా పని నేనే చేయాలి అన్న ఆలోచన లేకపోవడం బాధాకరం. నెల నెల ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్నాను అనే ఒకసారైనా ఆలోచన రాకపోవడం బాధాకరం. అధికారులు వారిపైన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కేసు నమోదు చేయవచ్చు కానీ ఎవరిపై కేసు నమోదు చేయరు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా అక్రమ కట్టడాలను కడుతున్న ఆపే ప్రయత్నం చేయరు. ఇప్పటికైనా కొత్తగూడెం లో జరుగుతున్న అక్రమ కట్టడాలను అరికట్టి వారిపై కేసులు నమోదు చేయవలసిందిగా నిర్మాణాలు మొత్తం పూర్తి అయ్యే దాకా అధికారులు చూసి చూడనట్టు ఉండడం కాకుండా అక్రమ కట్టడాలు తుది దశలో ఉన్నప్పుడే వారిపై కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి రెవెన్యూ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులు దీనిపైన కఠిన నిర్ణయం తీసుకొని అక్రమ కట్టడాలు కట్టే వారిపై చర్యలు తీసుకొని వాటిని కూల్చివేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు కీలక వ్యాఖ్యలు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గురువారం రోజు మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపైన కీలక వాఖ్యలు చేశారు. వారు మాట్లాడుతూ ఉచిత బస్సు తప్ప పథకాలు ఏమీ అమలు కాలేదు. నిరుద్యోగ యువతను ఆదుకోవాల్సింది పోయి, ముళ్ల కంచెలు వేసి కొడుతున్నారు. నిజాయితీగా ఉన్నందుకే నాకు టికెట్ రాలేదు.తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు సమానంగా డిప్యూటీ సీఎం భట్టి ఫోటో కూడా పెట్టాలి అంటున్న మోత్కుపల్లి నర్సింహులు.

## మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు జన్మదినోత్సవం



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు జన్మదినోత్సవం వేడుకలలో పాల్గొని శాలువా కప్పి ఘనంగా నిర్వహించిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ శ్రేణులు.

## కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు



తరంగాలు ప్రతినిధి/వరంగల్:

వరంగల్ జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన సత్య శారదా దేవిని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదా దేవికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మామిళ్ల చెన్నై తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి అమానుషం

**-టి జె యు జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి, వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజఫసివుద్దీన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ని కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

తెలంగాణ రాష్ట్ర డీజీపీ గా జితేందర్ నియామకం కావడంతో గురువారం రోజు డిజిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసారు. శాలువ కప్పి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ శాఖ కిలక పాత్ర పోషిస్తుందని బీర్ల ఐలయ్య అన్నారు.

## కస్తూరి గాంధీ గురుకుల బాలికల పాఠశాల ప్రారంభోత్సవం



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

అడవిదేవులపల్లి మండలంలో నూతనంగా నిర్మించిన కస్తూరి బా గాంధీ గురుకుల బాలికల పాఠశాల ప్రారంభించిన నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నూతి శ్రీకాంత్ గౌడ్ కి ఘన సన్మానం



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్ గౌడ్ ను ఓబీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, ఓబీసీ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ లు మర్యాద పూర్వకంగా కలిసి హర్థిక శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించి సన్మానించారు. బీసీల అభ్యున్నతికి కృషి చేయాలని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఓబిసి తరపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మనం మిర్యాలగూడ మన పరిశుభ్రత కార్యక్రమం.



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ ఇందిరమ్మ కాలనీ 6వ, వార్డు లో మన మిర్యాలగూడ మన పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బి ఎల్ ఆర్ ఆదేశాల అనుసారం పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ మురికి కాల్వలు శుభ్రం చేఇంచడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో 6వ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ వార్డు ఆఫీసర్ పతాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్షల్లో వసూళ్లు విద్యా విధానానికి తూట్లు

- చదువు చారెడు ... ఫీజులు బారెడు
-ప్రైవేటు విద్య...ర్యాంకులు మిద్య!
-తల్లితండ్రులపై అధిక భారం
-ప్రచారం ఆకాశం... చదువులో అధ్వాహ్నం?
తల్లిదండ్రుల బలహీనత పెట్టు'బడి'
-ఇంతటి అరాచకంపై నోరు మెదుపుని డిఈఓ, ఎంఈఓ
- ప్రైవేటు విద్యా సంస్థల అడ్డగోలు ఆగడాలు
- ఫీజుల దోపిడే ప్రైవేటుకు రాబడి!
-ప్రైవేట్ యజమాన్యం కి నేనున్న అంటున్న డి పేరుకే విద్యాశాఖ అధికారి వరాసు మొత్తం ప్రైవేట్ కే నాట
-తల్లిదండ్రులలో నెలకొంటున్న గందరగోళం!
-దశాబ్దాలుగా ఇదే తీరు... విద్యాశాఖలో మార్పు రాదు!
-ప్రైవేట్ స్కూళ్లకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి
-యన్ యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్.. విద్యార్థి విభాగం భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్
-నిబంధనలు పట్టించుకోని ప్రవేట్ విద్యాసంస్థలు
-అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులు విలవిల.. చేష్టలుడిగిన విద్యాశాఖ
-మార్గదర్శకాలు పాటించని పాఠశాలపై చర్య శూన్యం
-పాఠశాలలో కానరాని ఫీజుల పట్టిక
-యదేచ్ఛగా పుస్తకాలు యూనిఫామ్ అమ్మకాలు యజమాన్యాల అధిక వసులతో ప్రవేట్ పాఠశాల



పినపాక /తరంగాలు

పినపాక, మణుగూరు భద్రాది కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు నియమ నిబంధ నలను పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. కనీస మార్గదర్శ కాలు పాటించకుండా జీవో 1ని తుంగలో తొక్కుతూ అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరిట వ్యాపారాలు కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నిబంధ నలను పాటించకుండా అనేక పాఠశాలల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు మాత్రం చేష్టలుడిగి చూస్తున్నారన్న అపవాదును ఎదుర్కొంటున్నారు. పర్యవసానంగా విద్యాహక్కు చట్టం అనేది కేవలం కాగితాలకే పరిమితమైంది. విద్యార్థుల సంక్షేమం కోసం రూపొందించిన చట్టాలు కార్పొరేట్ స్కూళ్లకు దాసోహం అయిపోతున్నాయి. భద్రాద్రి జిల్లా పరిధిలోని అనేక ప్రైవేటువిద్యాలయాలు విద్యాహక్కు చట్టాన్ని కానీ, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జిఓ ఎమ్ ఎస్ ను కానీ అనుసరించకుండా ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నప్పటికీ వారిని నిలువరించే చర్యలు మాత్రం కానరావడం లేదు. కనీస నిబంధనలను పాటించకుండా నిర్ణీతవసతులు కల్పించకుండా స్థాపించిన పాఠశాలల్లో ఫీజులు మాత్రం లక్షల్లోకి చేరిపోయాయి. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాల పేరిట, స్కూల్ యూనిఫాంల పేరిట వ్యాపారాన్ని సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఆదిశగా కనీసం కన్నెత్తికూడా చూడడం లేదు. ఈ విషయమై అనేక ఫిర్యాదులు అందుతున్నప్పటికీ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న విద్యాలయాలపై చర్యలు చేపట్టని అధికారుల తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యాశాఖ ఉన్నత అధికారులు ఎలాంటి తనిఖీలు చేయకపోవడం అనుమానాలకు తావిస్తుంది. నియమనిబంధనల ప్రకారం ప్రతీ పాఠశాలలో వారి వార్షిక ఫీజులు తీసుకునే నిర్ణయం గవర్నింగ్ బాడీ పై ఆధారపడి ఉంటుంది. ప్రతీ పాఠశాల ఆదాయ వ్యయాలను బేరీజు వేసుకుని గవర్నింగ్ బాడీ ఆమోదం పొంది ఫీజ్ స్ట్రక్చర్ విద్యాశాఖ కార్యాలయంలో అప్పజెప్పి ప్రతీ పాఠశాలలో అందరికి కనిపించే లాగా నోటీసు బోర్డులో పెట్టాలి. కానీ ఈ నియమనింధకలను ఎన్ని పాఠశాలు పాటిస్తున్నాయో భద్రాద్రి జిల్లా విద్యాశాఖ ఉన్నత అధిరులకు తెలియదంటే ఆశ్చర్యమే. ఇలా అడ్డగోలుగా వార్షిక ఫీజులు, పుస్తకాల ఫీజులంటూ ఒక్కో విద్యార్థి నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నాత అధికారులు స్పందించి తనిఖీలు జరిపి స్కూల్ ఫీజ్ స్ట్రక్చర్ ను అనుసరించి ఫీజులు వసూలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావంతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, ప్రణయ్ పాల్గొన్నారు.

## గంజాయి నుండి యువతను కాపాడుకుందాం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




తరంగాలు ప్రతినిధి/వరంగల్:

మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ట్రై సిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు, వినియోగం జరిగే ప్రాంతాల వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు ఇప్పటి వరంగల్ గంజాయికి సంబంధించి నమోదయిన కేసులు, పట్టుబడిన స్మగ్లర్లు, గంజాయి వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ల వారిగా అడిగి తెలుసుకోవడంతో పాటు గంజాయి కట్టడికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారిందని. యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని. ఇలాంటి యువత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను గతంలో విక్రయాలు, రవాణా కు పాల్పడిన నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలని. గంజాయి నియంత్రణ కై నార్కోటిక్ విభాగం అధికారుల సహకారం తీసుకోవాలని. మనందరం సమన్వంతో పనిచేస్తూ భవిష్యత్తులో వరంగల్ కమిషనరేట్ ను గంజాయి రహిత కమిషనరేట్ గా మారుద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, మధుసూదన్, సైదులు, దేవేందర్ రెడ్డి, తిరుపతి, భీమ్ శర్మ,, తిరుమల్ డేవిడ్ రాజుతో పాటు ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ లు, నార్కోటిక్, సిసిఆర్బి, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి చొరవతో త్వరలో చెక్ డ్యాంల నిర్మాణం

**-మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**
**-తీర్థాల,కట్టు కాచారం, సదాశివపురం వద్ద స్థలాల పరిశీలన**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్/నేలకొండపల్లి:

రైతులకు వేసవిలో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, భూగర్భ జలాల నిల్వలు పెరిగేలా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెక్ డ్యాముల నిర్మాణాలు త్వరలోనే చేపట్టబోతున్నారని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల దేవస్థానం వద్ద మున్నేరు కాలువను పరిశీలించారు. ఆలయ అవసరాలు, స్థానిక రైతులకు ఉపయోగపడేలా ఇక్కడ మినీ చెక్ డ్యాం నిర్మాణం అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. అనంతరం నేలకొండపల్లి మండలంలోని కట్టు కాచారం పైనంపల్లి ఏరు, సదాశివపురం గ్రామాల్లోని వాగులను స్థానిక నాయకులతో కలిసి దయాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ నిర్మాణాలతో రైతుల సాగు విస్తీర్ణం పెరుగుతుందని స్థానిక కర్షకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి రైతులెవరికీ ఇబ్బంది రాకుండా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఐబీ ఈఈ వెంకటేశ్వరరావు, డీఈ లు మన్మధరావు, తాళ్ళూరి నరేష్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, బోడా వెంకన్న, నేలకొండపల్లి మండల నాయకులు కొడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, మామిడి వెంకన్న, కొర్లకుంట నాగేశ్వరరావు,చందూ నాయక్, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు,ఏటుకూరి చిన్న పుల్లయ్య,బోయపాటి నారాయణ,బోయపాని రాంబాబు,వీరబాబు, చిత్తూరి అచ్చయ్య, తీగ రమణయ్య, సైదులు,భూక్యా పీరు, రుషికేషి,మేళ్లచెరువు నాగేశ్వరరావు,సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం పై అవగాహన కార్యక్రమం




పినపాక /తరంగాలు

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ దుర్గ భవాని ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ దుర్గ భవాని మాట్లాడుతూ వివాహం అయిన తర్వాత కనీసం రెండు సంవత్సరాల వరకు గర్భం రాకుండా జాగ్రత్త పడాలని ఇద్దరు పిల్లల మధ్య వ్యవధి కనీసం మూడు సంవత్సరాలు ఉండేలా ఈయన పద్ధతుల పాటించాలని , ఈ వ్యవధి కేవలం నియంత్రణ కోసమని గాక , తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణలో ఒక ముఖ్యమైన అంశంగా చెప్పొచ్చని వెంట వెంటనే కాన్పుల వల్ల తల్లి బిడ్డల పోషణ, ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ధ చూపని కారణంగా ఇద్దరు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఎక్కువగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణ భారతదేశ కొత్త గుర్తింపు మరియు ప్రతి జంటకి గర్వకారణం అని ఆమె పేర్కొన్నారు. ప్రసవానంతరం ఐ యూని సిడి అత్యావసర గర్భనిరోధక మాత్రలు , గర్భనిరోధక మాత్రలు మాలా ఎన్ పద్ధతుల ద్వారా బిడ్డకు బిడ్డకు మధ్య గ్యాప్ ఉండేలా పాటించవచ్చునని ," చిన్న కుటుంబం చింత లేని కుటుంబం" అని ఈ సందర్భంగా డాక్టర్ దుర్గ భవాని తెలిపారు. కార్యక్రమంలో పవన్, సుష్మ, రామరాజు, సుగుణ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ


**-ఎంపీఓ**



పినపాక/తరంగాలు

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన పినపాక మండల ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వదులుతున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉంచుతున్నామన్నారు. 23 గ్రామపంచాయతీలలో బ్లీచింగ్ పనులు సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. రహదారులపై నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నీరు నిలవకుండా ఉండే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు గాని సెక్రటరీలకు గాని తెలపాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



తరంగాలు /సంగెం
ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని కారల్ మర్క్స్ నగర్ లో బుధవారం గ్యాస్ పేలడంతో తీవ్రంగా గాయపడిన బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ జెడ్పిటిసి తూర్పాటి సారయ్య, నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడుప మహేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సారయ్య, మహేష్ లు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ రెడ్డి పాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాల రెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం జరిగిన గ్యాస్ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. ఇట్టి విషయాన్ని వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ దృష్టి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఇట్టి సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం అభిలాష్. సౌరం చిన్నయ్య. పల్లకొండ చందు. సౌరం టోనీ ప్రకాశం. అభిషేకం. లింగస్వామి. యూత్ నాయకులు కసజ్వాల వినయ్. గాదె అఖిల్. తాళ్ల పెల్లి రాకేష్. నల్ల మహేష్. పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్య కళ భవనాల స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి, రఘునాధపాలెం మండలం రఘునాధపాలెం గ్రామాల్లో సుమారు 40 ఎకరాల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలని అన్నారు. భవనాల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, స్థల సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలం అంత కలియ తిరుగుతూ, కళాశాలకు సంబంధించి భవనాల నిర్మాణం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, తహశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై ఖమ్మం జిల్లా మంత్రులు దృష్టి పెట్టాలి

**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్.**
**-రాష్ట్రం లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి**
**-డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లాలు మండల కేంద్రాలలో గ్రామ కమిటీలు సర్వేలు నిర్వహించే భాగంలో స్థానిక ఖమ్మం టౌన్ ముస్తాఫ్ నగర్ శాంతినగర్ ఏరియాలో డివైఎఫ్ఐ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా స్థానిక సమస్యలపై యూత్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో పలు అంశాలు తెరమీదికి వచ్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి డివైఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ స్థానిక సర్వే అనేక అంశాలు యువతి యువకుల సమస్యలను స్వీకరించడం జరిగింది. స్థానిక సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఎన్నో అసమానతలు గురవుతున్న ప్రాంతంగా కనబడ్డది అని తెలియజేశారు. కావున తక్షణమే ఖమ్మం జిల్లా మంత్రివర్గ శాఖలు మిగతా అధికారులు గ్రామాలు డివిజన్ వారిగా పర్యటించి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని చెప్పడం అదేవిధంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ యువతీ యువకులు ఉద్యోగాలు లేక సరైన పని విధానం లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు కావున తక్షణమే రాష్ట్రంలో ఉన్న ఖాళీలను సంబంధించిన ఉద్యోగాలు ప్రభుత్వం భర్తీ చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పడం జరిగినది.. అలాగే అఖిల భారత మహిళా సంఘం సీనియర్ జిల్లా నాయకురాలు ఎస్కే బేగం,అజిత మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సరైన వైద్యం అందగా ఎన్నో ఇబ్బందులకి గురవుతున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఇప్పుడు ఉన్నటువంటి గవర్నమెంట్ చేపట్టాలి లేనిపక్షంలో మహిళా సంఘం గా మేము ముందుకు రావాల్సిన వుంటుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వన్ టౌన్ అధ్యక్షులు రావులపాటి నాగరాజు, రెహమాన్ , మహారాజ్ గౌస్ పాషా,డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ఉమ్మనేని రాంబాబు, దాసరి నాగేశ్వరరావు, నాగులు మీరా , సుందరయ్య ,సత్తార్,చింటూ ,చంటి తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి దొంగలు అరెస్టు



తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ముదిగొండ మండలం :
జూలై ఎనిమిదో తారీకున అర్ధరాత్రి 12:30 సమీపంలో రామాంజనేయులు అనే విద్యార్థి చిరుమర్రి నుండి కమలాపురం వెళ్తుండగా వనంవారి కృష్ణపురం గ్రామ సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్ వద్ద ముగ్గురు వ్యక్తులు స్కూటీపై వచ్చి రామాంజనేయులు బైకు ఆపి చంపుతా అని బెదిరించి అతని వద్ద నుంచి 2,20,000 యమహా ఎం టి స్పోర్ట్స్ బైక్, 30 వేల రూపాయల ఒప్పో స్మార్ట్ ఫోన్ ని దోపిడీ చేశారు. ఇట్టి విషయం ముదిగొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ఎస్సై గజ్జెల నరేష్ 48 కంటల్లోనే అట్టి దోపిడి దొంగలను పట్టుకొని దోపిడీ చేసిన బైకును, ఫోను స్వాధీనం చేసుకున్నారు. దొంగల వివరాలు ఖమ్మం రూరల్ మండలానికి చెందిన ఏ1.పోతురాజు నవీన్ పల్లెగూడెం గ్రామం, ఏ2. మందాటి అజయ్ కుమార్ ఎం. వెంకటయ్య పాలెం, ఏ3. బొబ్బిలి లోకేష్ ఎం. వెంకటాయ పాలెం, రెండు రోజుల్లోనే దొంగలను చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న ముదిగొండ మండల ఎస్సై గజ్జెల నరేష్ ను మండల ప్రజలు ఉన్నత అధికారులు అభినందించారు ఇలాంటి పోలీసులు ఉన్నంతకాలం ప్రజలు క్షేమంగా ఉంటారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

**-ఎస్ఐ గండ్రాతి సతీష్**



తరంగాలు నర్సింహులపేట
నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి రూపుల తాండ లో గుడుంబా స్థానాలపై దాడులు నిర్వహించారు పోలీసులు400లీటర్ల బెల్లం పాకం,పది లీటర్ల గుడుంబా ధ్వంసంఅనంతరం మత్తు పదార్థాల పై సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు ఎస్ఐ సతీష్ గ్రామాలలో అనుమానితులుగా ఎవరు కనిపించిన సమాచారాలు ఇవ్వాలని అన్నారు

## పోలీసుల దౌర్జన్యం నశించాలి

**-బార్ అసోసియేషన్ బి తొర్రూరు**




తరంగాలు న్యూస్ తొర్రూరు
తొర్రూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. బుధవారం సిద్దిపేటలో అడ్వకేట్ రవి కుమార్ పై చట్ట విరుద్ధంగా జరిగిన పోలీసుల దాడి మరియు వారు ప్రదర్శించిన తీరును ఖండిస్తూ గురువారం తొర్రూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.
అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై కక్షి దారులు,పోలీసుల దాడులు పెట్రేగిపోతున్నాయనీ, భాదింపబడే వారి పక్షాన అహర్నిశలూ పోరాటం చేస్తున్న న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పరిణామం కాదని పేర్కొని, వీటిని అరికట్టాలంటే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశ పెట్టాలనీ, ఇప్పటివరకు జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం, ట్రెసరర్ సైదులు, స్పోర్ట్స్ ఆండ్ కల్చరల్ సెక్రటరీ నాగరాజు మాదగాని న్యాయవాదులు బండపల్లి వెంకన్న, వల్లపు మహేష్,పొడకంటి యాకాంబ్రం, వల్లపు మధుసూదన్, రఘురాంరెడ్డి, వల్లపు అయిలోని,బొల్లం వెంకటేష్, నగేష్ దరావత్, లింగాల శ్రీను, ఎల్లేష్,బాషిపంగు వెంకటేశ్వర్లు,గంపల ప్రవీణ్,బొర్రా కుమార్లి, తదితరులు పాల్గొని నిరసన బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కై తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్థలం కేటాయించాలి

**-తెలంగాణ రజక వృద్ధార్ల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య**
**-స్థలం కేటాయింపుకై సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి**



తరంగాలు న్యూస్ తొర్రూరు
తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకై తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్థలం కేటాయించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే యశస్వి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి మాట్లాడుతూ, ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకై స్థలం కేటాయింపు గురించి మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయింపు జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో అర్జీ పెట్టుకోవడం జరిగిందని, గతంలో కూడా తహసిల్దార్ మరియు మున్సిపాలిటీ కార్యాలయంలో కూడా వినతి పత్రాలు అందజేయడం జరిగిందనీ, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలం కేటాయింపు జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య, టౌన్ అధ్యక్షులు చింతల మధు, ఉపాధ్యక్షులు ఓరుగంటి ప్రవీణ్, సంఘం సభ్యులు కొండ్రాతి రామకృష్ణ, మడిపెద్ది కార్తీక్, మచ్చ యాకయ్య, ఓరుగంటి సైదులు, పొడుపుగంటి సుధాకర్, పైండ్ల సంపత్, పైండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కాస్మోటిక్ ఫ్యాక్టరీ ప్రారంభించిన ఎంపీ కడియం కావ్య





తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
హనుమకొండ నగరంలోని సుబేదారిలో ఏర్పాటుచేసిన కాస్మోటిక్ ఫ్యాక్టరీని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ప్రారంభించారు. సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ఇలాంటి కాస్మోటిక్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణలో మొట్టమొదటిసారిగా హనుమకొండ నగరంలో కాస్మోటిక్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి నట్లు నిర్వాహకులు తెలిపారు. రోజు రోజుకు బ్యూటీ ఇండస్ట్రీ పెరుగుతుందని ఈ క్రమంలో నాణ్యమైనటువంటి బ్యూటీ ప్రొడక్ట్స్ ను అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జావేద్,ఇమ్రాన్ అహమ్మద్ ప్రియాంక,నాజియా ఉస్మా షేక్ అజీమ్ ఎండి రిజ్వాన్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రద్రి జిల్లా లో వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ డాక్టర్ యోగీతా రాణి పర్యటన







**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

సంపూర్ణత అభయాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా లో పర్యటించిన డాక్టర్ యోగితా రాణి ఐఏఎస్ వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ మరియు కేంద్ర ప్రభారి అధికారిలి .సంపూర్ణ అభియాన్ కార్యక్రమం లో భాగంగా గురువారం వ్యసాయ శాఖ జాయింట్ సెక్రటరీ మరియు కేంద్ర ప్రభారీ అధికారి డాక్టర్ యోగితా రాణా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి పర్యటించారు. పర్యటనలో భాగంగా సిగన్నభూపాలెం చెక్ డ్యామ్ ను పరిశీలించారు. అక్కడ ఇంజనీరింగ్ అధికారులను డ్యామ్ కు ఎన్ని నిధులు మంజూరు అయినవి, ఎంతవరకు పనులు పూర్తి అయినవి అడిగితేలుసుకున్నారు. అక్కడ వున్న రైతులతో ఆమె మాట్లాడుతూ చెక్ డ్యామ్ పనుల నాణ్యత ఎలావుందీ ఎన్ని నిధులు మంజూరు అయినది ఎంతవరకు ఖర్చు అయినది తెలుసా అని అడిగి, ఇది మీ డబ్బులతో నిర్మిస్తున్న డ్యామ్ మీరు అధికారులని అడిగి తెలుసుకొని, పర్యవేక్షించాలి అని అన్నారు. చెక్ డ్యామ్ కు ఇరువైపులా మొక్కలు నాటాలి అన్నారు.రైతులు చెక్ డ్యామ్ అవతల వైపు కు వెళ్ళడానికి మరియు పంటను తరలించాడని సరైన రహదారి లేదని రహదారి మంజూరు చేయవలసిందిగా కోరగా జిల్లా కలెక్టర్ ను పరిశీలించలసిందిగా ఆమె కోరారు. కలెక్టర్ రేపు ఎంపీడీఓ వస్తారు వచ్చి ప్రణాళిక తయారుచేస్తారు అని చెప్పారు.అనంతరం వేపలగడ్డ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీంచారు. అక్కడ వున్న మంచింటి వసతి ని పరిశీలించారు. అక్కడ వున్న గర్భిణీస్త్రీలు, పిల్లలతో ముచ్చటిOచారు. గర్భనిస్త్రీలతో మాట్లాడి వారికి పోషక ఆహారం, టీకాలు సమయానికి వేస్తున్నారా అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలను ఇప్పుడు ఎన్నో కాన్పు అని సరైన పోషకాహారం తీసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రెండవ కాన్పు అని చెప్పగా మొదటి కాన్పు ఎక్కడ చేయించుకున్నారు, సిజేరియనా, నార్మల్ డెలివరీ నా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిజేరియన్ అని చెప్పగా ఎందుకు సిజేరియన్ చేపించుకున్నారని ఏ ఆసుపత్రిలో చూపించుకున్నారని అనగా ప్రైవేటు ఆసుపత్రిలో అని బదులిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ కి అధిక ప్రాధాన్యత ఇస్తారని అందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో రిజిస్టర్ లను పరిశీలించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలను వారికి అందించే పోషక ఆహారం వివరాలను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో మొక్కను నాటారు. సర్వారం గ్రామంలోని ప్రాథమిక వైద్య కేంద్రం ను సందర్శించారు. అక్కడ ఏఎన్ఎం మరియు ఆశా వర్కర్లను వారు అందించే సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. హై రిస్క్ రిజిస్టర్ లో నమోదు సరిగా లేదు అని గమనించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయవలసిందిగా ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మందుల పట్టికను పరిశీలించి అందులోని మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న మందుల పట్టికను తెలుగులో అందరికీ అర్థమయ్యే విధంగా బయట బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం లోమహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా ఉద్యోగుల పిల్లల సంరక్షణకు ఏర్పాటుచేసిన కేంద్రమును ప్రారంభించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశంలోని ఆస్పిరేషన్ జిల్లాలకు ఆదర్శంగా మన జిల్లా ఉండాలి: డాక్టర్ యోగితా రానా ఐఏఎస్ వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ మరియు కేంద్ర ప్రభారీ అధికారి.ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో యోగితా రాణా ఐఏఎస్ జితేష్ వి పాటిల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆస్పిరేషన్ జిల్లాలకు ఆదర్శవంతంగా మన జిల్లాఉండాలని అధికారులకు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో ఆమెకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని నా యొక్క మొదటి పోస్టింగ్ భద్రాచలం లో చేశానని, జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. జిల్లా అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గుండాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను 100% సాధించాలని తెలిపారు. జాతీయ స్థాయిలో మన జిల్లాకు అవార్డులు సాధించాలని ఆమె తెలిపారు. వైద్యశాఖ అధికారులు మరియు మహిళా శిశు సంక్షేమ అధికారులు సమన్వయంతో పనిచేసే తక్కువ బరువు మరియు ఎత్తు ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరైన పోషకాహారం అందించడం ద్వారా పిల్లలను పోషకాహార లోపం నుండి ఆమె తెలిపారు. దీనికి గాను ఇంటింటి సర్వే నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1,85,000 మంది రైతులు ఐదు లక్షల 56 వేల ఎకరాల భూమి సాగులో ఉందన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించగా ప్రతి రైతు భూమి కి భూసార పరీక్షలు నిర్వహించాలని, కొత్తగూడెంలో భూసార పరీక్ష కేంద్రాని త్వరితగతిన అందుబాటులోకి తేవాలని అప్పటివరకు వ్యవసాయ కళాశాలలోని పరీక్ష కేంద్రం ద్వారా భూసార పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని గ్రంథాలయాల్లో అంధ , ముగా మరియు చెవిటి పిల్లల కోసం ప్రత్యేక ఛాంబర్ ను ఏర్పాటు చెయ్యాలి అని జిల్లా కలెక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభారీ కార్యదర్శి పవన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కె.వి.కె సైంటిస్ట్ డాక్టర్ ఆర్ శ్రీనివాసరావు,సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్య శాఖ అధికారి చంద్రమౌళి, వ్యవసాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అర్జునరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, గుండాల ఎంపీడీవో సత్యనారాయణ, గుండాల ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్మాది మేకల నాగరాజు ను నడి రోడ్డు పై ఉరి తీయాలి

**-ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ జిల్లా చెన్నారావు పేట ఎల్లయగూడెం చింతల్ తండా లో ప్రేమోన్మాది మేకల నాగరాజు అలియాస్ బన్నీ, అనే యువకుడు తన ప్రేమకు దీపిక తల్లి తండ్రులు ఒప్పుకోవడం లేదని అడ్డువస్తున్నారని రాత్రి 1:30 లకు అమ్మాయి కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో కత్తితో దాడి చేసి అమ్మాయి తల్లి తండ్రులు లను హత మార్చాడు. గాయపడి చికిత్స పొందుతున్న దీపిక,దీపిక సోదరుడు లను హన్మకొండ ఓ ప్రైవేట్ హాస్పటల్ లో పరామర్శించిన అజ్మీర వెంకట్ మాట్లాడుతూ...దీపిక కుటుంబం పై దాడి చేసి హతమార్చన ప్రేమోన్మాది ఉన్మాది ని తక్షణమే ప్రజా క్షేత్రం లో ఉరి తీయాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.అదేవిధంగా ప్రేమ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ బాలికలపై అత్యాచారాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటుగా భావిస్తావున్నాం రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు మహిళలకు ఎలాంటి రక్షణ లేకుండా పోతా ఉంది ప్రేమ ముసుగులో మహిళలపై దాడి చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని వారిని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్. మూడ్ రవి నాయక్. శ్రీనివాస్ నాయక్. భాస్కర్ నాయక్. మోహన్ నాయక్ .వసంత నాయక్ అభివర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిసిన కుడా చైర్మన్ ఇనగాల



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**

కుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర రహదారి అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి. శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ కే. సరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా సర్సింహ రెడ్డిలు సీఎంను కలిశారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి లను,మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డిని, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెల్ల చిన్నా రెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు.

# బోనం ఎత్తిన కొండా సురేఖ,సుస్మితా పటేల్

**-కోట గండి మైసమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ,కొండ సుస్మితా పటేల్**



**తరంగాలు /హన్మకొండ జిల్లా ప్రతినిధి**

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని తన సొంత గ్రామమైన వంచనగిరిలోని కోట గండి మైసమ్మ బోనాలు సందర్భంగా బోనం ఎత్తుకొని బయలుదేరి తల్లికి మోక్కులు సమర్పించిన అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ ప్రకృతి పట్ల తెలంగాణ ప్రాంతానికున్న ఆరాధనకు, తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక తత్వానికి బోనాల ఉత్సవాలు నిదర్శనంగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను, వైభవాన్ని బోనాలు జగద్వితం చేశాయని మంత్రి సురేఖ పేర్కొన్నారు.ప్రకృతిని తల్లిగా భావిస్తూ, బోనాలతో అమ్మవార్లకు పండుగ చేసే ఆచారం శతాబ్దాలుగా కొనసాగుతూ వస్తున్నదనీ మంత్రి తెలిపారు. కోట గండి మైసమ్మ మైసమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం ప్రజలు సుఖ సంతోషాలతో సకల సంపదలతో సుభిక్షంగా వర్ధిల్లాలని మంత్రి సురేఖ ప్రార్థించారు.

# మహిళలను ఆర్థికంగా శక్తిమంతులుగా చేయడమే మహిళ శక్తి పథకం





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ఏపీఎం, సిఏ, మహిళా సమైక్య సంఘాల బాధ్యులతో మహిళా శక్తి పథక అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని అన్నారు. జిల్లా, మండల మహిళా సమాఖ్యలు వారు స్వంతంగా నిర్వహించగలిగే యూనిట్లు ఎంచుకోవాలన్నారు. ఆయా యూనిట్ల నిర్వహణపై అనుభవం ఉంటే లాభసాటి అవుతుందన్నారు. మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని అయిపోయినందున, ఖాళీగా ఉండగా, ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ఆర్డర్లు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్, నాటుకోళ్ల పెంపకం, పాడి గేదెలు, టెంట్ హౌజ్ తదితర యూనిట్లపై చర్చ చేశారు. ప్రతి మండలంలో ఎంపిడిఓ, ఏపీఎం, మండల సమైక్య లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని మండల మహిళా శక్తి ప్లానింగ్ సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, సింగరేణి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, పెనుబల్లి మండల సమైక్య కోశాధికారి రాధిక, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ నగర్ కాలనీ సమస్యలపై ఎమ్మార్వో ని కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,



**తరంగాలు/ఖమ్మం ప్రతినిధి**
రఘునాథపాలెం మండలం ఉదయ నగర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు కందుల చిన్నప్ప, రాములు స్థానిక పరిసరాలను దృష్టిలో ఉంచుకొని అక్కడ విపరీతంగా వర్షాల ప్రభావం వల్ల చెత్త బాగా పెరిగి దోమల బెడద ఎక్కువ కావడం వల్ల స్థానిక రంగనాథపాలెం మండలంలోని ఎమ్మార్వో ని కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రం అందించిరు ,వారు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేసినార

## 15 ఇసుక ట్రాక్టర్ ల పట్టివేత

**- ఎస్సై గంద్రాతి సతీష్**

**తరంగాలునర్సింహులపేట**

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 15 ఇసుక ట్రాక్టర్ లను గురువారం పట్టుకున్నట్లు నర్సింహులపేట ఎస్సై సతీష్ తెలిపారు. నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి ,జయపురం గ్రామ పరిసరాలు ఉన్న అకేరు వాగు నుండి అక్రమ ఇసుక తరలింపుకు పాల్పడుతున్న 15 ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది.

# ఇది ప్రజా పాలనా లేక రాచరిక పాలనా





- -రాష్ట్రంలో ఎస్సి,ఎస్టీ లకు రక్షణ ఎక్కడా
- -ఎమ్మెల్యే పిఏ ప్రోద్బలంతో తొర్రూరు ఎస్సై యువకుడిని కొట్టడం దారుణం
- -నేను కొట్టినట్టు జడ్జికి కానీ బయట చెప్తే, నువ్వు మిగలవు అంటూ ఎస్సై బెదిరింపులు
- -పాలకుర్తి ఎమ్మెల్యే మిమ్మల్ని గెలిపించింది మీ పీఏనా లేకపోతే పాలకుర్తి ప్రజలా
- -తొర్రుర్ ఎస్సై,పాలకుర్తి ఎమ్మెల్యే పిఏ పై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- -లేదంటే ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేస్తాం
- -లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు

**- గుగులోతు భీమా నాయక్ డిమాండ్**

**తరంగాలు/తొర్రుర్ :**
అకారణంగా లంబాడీ యువకుడిపై చేయి చేసుకున్న తొర్రూరు ఎస్సై తో పాటు పాలకుర్తి ఎమ్మెల్యే పిఏ పై తక్షణమే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు.గురువారం తొర్రురు సన్నూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేఖర్లతో మాట్లాడారు.పోలీస్ ట్రైనింగ్ లలో ఎక్కడైనా ప్రజలను కొట్టాలని , బండ బూతులు తిట్టాలని మీకు నేర్పించారా ? అని భీమా నాయక్ ప్రశ్నించారు. తొర్రూరు పట్టణం వెలికట్టే కు చెందిన మాలోతు సురేష్ బాబు నాయక్ అనే యువకుడు విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ, లంబాడి హక్కుల పోరాట సంఘంలో జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తున్నాడని తెలిపారు.ఈ క్రమంలో రెండు రోజుల క్రితం సోషల్ మీడియా ద్వారా సురేష్ బాబు ఎమ్మెల్యే పిఏ ను ప్రశ్నించాడు ?. అయితే ఎమ్మెల్యే పిఏ ను నేను నన్నే ప్రశ్నిస్తావా అంటూ ఎస్సై ముందే యువకుడిని భయభ్రాంతులకు గురిచేసి, నానా బూతులు తిడుతూ, నీ అంతు చూస్తా అంటూ బెదిరించడం భాదాకరం అని, ఈ విషయంపై ఎస్ఐ సురేష్ బాబును పోలీస్ స్టేషన్కు పిలిపించి అకారణంగా కొట్టడం జరిగింది.నేను కొట్టినట్టు బయట చెప్తే నువ్వు మిగిలినవు అంటూ ఎస్సై బెదిరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.అసలు కొట్టే హక్కు ఎస్ఐకి ఎవరు ఇచ్చారు ? లంబాడీ యువకుడి పై చేయి చేసుకోవడమే కాకుండా, బండ బూతులు తిట్టాడు, కావున తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఆ ఎస్సై ను సస్పెండ్ చేసి ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో దళిత, గిరిజనులకు రక్షణ లేకుండా పోతుందని, దళిత ఎస్సై మరణం సంఘటన మరువక ముందే లంబాడీ యువకుడు పై చిత్రహింసలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పిఎస్ పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్,డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్,జిల్లా నాయకులు శ్రీను నాయక్, సేవాలాల్ సేన పాలకుర్తి మండల అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, ఎం సి పి ఐ, జిల్లా నాయకులు అరుణ్ నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా నాయకులు శివవర్మ నాయక్,రాములు,రాజేందర్, రవీ,సరోజ,ధ్వలి, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో
# జిల్లాను అగ్రగామిగా నిలబెడదాం

**-రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.**



**తరంగాలు /హన్మకొండ జిల్లా ప్రతినిధి**
వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో నగర మేయర్,జిల్లా కలెక్టర్, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్, డీఎఫ్ఓ లతో కలిసి వన మహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వన మహోత్సవంలో అందరి భాగ్యస్వామ్యంతో విరివిగా మొక్కలు నాటి జిల్లాను అగ్రగామిగా నిలబెడదామని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ పిలుపునిచ్చారు.వనమహోత్సవం వజ్రోత్సవం లో భాగంగా వరంగల్ మహానగరక పాలక సంస్థ, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని లేబర్ కాలనీ ఈ ఎస్ ఐ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఇంటింటికి మొక్కలు నాటుటకు గాను మంత్రివర్యులు మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కే యం మున్షి వనోమమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి,అప్పటి నుండి ప్రతి సంవత్సరం జులై మొదటి వారంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు.పచ్చదనం పెంచడంలో ప్రజలను ప్రోత్సహించి మొక్కలు నాటడంలో భాగ్య స్వాములు చేస్తూ పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద వృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.గత నెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వన మహోత్సవం వజ్రోత్సవ లోగో ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి మన జిల్లా నుండే శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం 20 కోట్ల మొక్కలు లక్ష్యం, జిల్లా లక్ష్యం 24 లక్షలు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం జిల్లా మొక్కలు నాటడంలో రెండో స్థానంలో ఉందని, ప్రథమ స్థానానికి చేరుటకు కృషి చేయాలన్నారు. రావి, వెదురు, మర్రి, చిందుగా నేరేడు, ఉసిరి, చింతా, వేప మొదలగు 12 ఫీట్ల ఎత్తుగల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. రైతులకు శాండల్ వుడ్ వెదురు ఈత ఆగ్రో ఫారెస్ట్రీ కింద పెంచుకొనుటకు మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు.ఆలోచన బాగా ఉన్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోతులు అడవులకు పోవాలంటే అడవిలో పండ్ల మొక్కలు విరివిగా నాటాలని అడవి శాఖ అధికారులకు దేశాలు జారీ చేశామని మంత్రి అన్నారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మానవునికి కూడా ముప్పు వాటిల్లుతుందని, ప్రజలకు చైతన్యం కల్పించే విధంగా డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలించడంలో మార్పు స్వయంగా మన నుండే రావాలని, వివిధ వాణిజ్య దుకాణాల యజమానులతో సమావేశమై ప్లాస్టిక్ నియంత్రణ పట్ల వారిని జాగృతం చేసి అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరలో గ్రేటర్ వరంగల్ పరిధిలో యువకులు స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను కోరారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు నేడు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వెయ్యి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. గత మార్చి నెలలో మంత్రివర్యులు కొండ సురేఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వరంగల్ పట్టణంలో లక్షణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని 12 ఫీట్ల ఎత్తు గల మొక్కలను పంపిణీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం నిరంతర ప్రక్రియని, చెట్లు నీడనిచడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయన్నారు. బర్త్డే ఈవెంట్ల సందర్భంగా ఇళ్లలో పిల్లలచే మొక్కలు నాటించేలా చిన్నప్పటి నుండే అలవాటు చేయించాలన్నారు. గ్రేటర్ వరంగల్ ఆధ్వర్యంలో సెంట్రల్ మీడియన్, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ , ప్రభుత్వ ఖాళీ స్థలాలలో, చెరువులు, కుంటలలో పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆక్రమణకు గురి కాకుండా ప్రణాళిక బద్దంగా మొక్కలు నాటడం చేపడుతున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వజ్రోత్సవం వనమహోత్సవం కార్యక్రమం గత 75 సంవత్సరాలుగా చేస్తున్నామని, ఇది ఒక నిర్విరామమైన యజ్ఞం అన్నారు. మొక్కల ప్రాముఖ్యత జీవన విధానం మా భారతీయ సంస్కృతిలో ఉందని, ఈ యజ్ఞాన్ని ఇలాగే కొనసాగిస్తూ వృక్ష సంపదను పెంచుతూ బయోడైవర్సిటీ పెంచుతూ, పర్యావరణ కాలుష్య సమస్యలు అధిగమిస్తూ సుఖంగా జీవనం సాగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు మంత్రి , మేయర్, కలెక్టర్, డిఎఫ్ ఓ, కమిషనర్ అందరితో కలిసి వన మహోత్సవ ప్రతిజ్ఞ చేశారు.జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, డిఎఫ్ ఓ ప్రసంగించినఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, సురేష్ జోషి, మరుపల్ల రవి, రామ టీజస్వి శిరీష్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, బల్దియా, అటవీ, ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు, మెప్మా అధికారులు, ఆర్పీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక ఆత్మహత్య యత్నానికి కారణమైన ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

**-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ సి ఓ కార్యాలయం ముందు ధర్నా**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు**



**తరంగాలు /మహబూబాబాద్:**
విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి గిరిజన బాలిక ఆత్మహత్య యత్నానికి కారణమైన కేసముద్రం గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ స్వప్నను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ సి ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్సిఓ రాజ్యలక్ష్మి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఘటన బుధవారం సాయంత్రం జరిగిన అక్కడున్న ప్రిన్సిపాల్ గుట్టు చప్పుడు కాకుండా అమ్మాయిని హాస్పిటల్ కి తరలించి ,బయటకు తెలవకుండా వ్యవహరించిందని అన్నారు. ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లనే ఆ అమ్మాయి ఆత్మహత్యానికి ప్రయత్నించిందని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో సమస్యల పట్ల చెబుతున్న కనీసం శ్రద్ధ పెట్టకుండా ప్రిన్సిపల్ ,ఆర్ సి ఓ వ్యవరిస్తున్నారని అన్నారు. గిరిజన జిల్లాలో గిరిజనులకు బాలికకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం విద్యార్థిని కుటుంబానికి ఎక్స్ గ్రే షియా చెల్లించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ ఘటనకు కారణమైన ప్రిన్సిపల్ను సస్పెండ్ చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజనులతో కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సూర్యప్రకాష్ ,గంధసిరి జ్యోతి, బస్సు భాను, సింహాద్రి, కుండ్ల రాకేష్ ,రాజేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పిఏసిఎస్ చైర్మన్ పరామర్శ,ఆర్థిక సహాయం



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిసుపాక నర్సయ్య మృతి చెందింది. విషయం తెలుసుకున్న పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా నర్సయ్య భౌతిక దేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి, 4వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జోసెఫ్, అనిల్,ఐలయ్య,కుమారస్వామి, రాజు,బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

## సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో ఆషాఢం సేల్స్




తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాల్లో ఆషాఢ మాసానికి ఉన్న ప్రత్యేకత నేపథ్యంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్స్‌లో భారీ తగ్గింపు ధరలతో సరికొత్త ఆఫర్‌లను అందిస్తున్నది. ఇందులో భాగంగా కిలోల్లో షాపింగ్ చేసి టన్నుల్లో ఆనందం పొందండంటూ అన్ని రకాల వస్త్రాలపై 66 శాతం తగ్గింపు ధరలతో 'ఆషాఢం నంబర్-1 కిలో సేల్' ఆఫర్ అందుబాటులోకి తీసుకొచ్చింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డెబిట్/క్రెడిట్ కార్డులపై ఈఎంఐ సదుపాయాన్ని కల్పించడంతో పాటు రూ.5 వేల వరకు తక్షణ డిస్కౌంట్ అందిస్తున్నది. వినియోగదారుల అభిరుచి మేరకు కంచి, ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, పోచంపల్లి.. డిజైనర్ శారీస్, హై ఫ్యాన్సీ శారీస్, క్యాటలాగ్ శారీస్, కిడ్స్ వేర్ వంటి వైవిధ్యభరితమైన వస్త్ర శ్రేణిని అందుబాటులో ఉంచారు. ఆషాఢం నంబర్-1 కిలో సేల్ ఆఫర్‌ను మరింత ఆకర్శణీయంగా తీర్చిదిద్దేందుకు వస్త్ర ప్రియుల కోసం సరికొత్త స్టాక్‌ను తెలుగు రాష్ట్రాల్లో ఉన్న షోరూమ్‌లలో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఆషాడ వేడుకల సందర్భంగా వస్త్రాభిమానుల నుంచి 'నభూతో..' అన్న రీతిలో అనూహ్య స్పందన లభిస్తుందని.. మహిళా లోకం పెద్ద ఎత్తున షోరూమ్‌లకు తరలిరావడమే నిదర్శనమన్నారు.

## టాటా కార్లు కొనేవారికి గుడ్‌న్యూస్..
## ఆ రెండు టాటా ఈవీ కార్లపై అదిరే డిస్కౌంట్..!

ప్రపంచవ్యాప్తంగా టాటా కంపెనీ కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. అధునాత ఫీచర్లతో తక్కువ ధరలో వచ్చే ఈ కార్లను అందరూ ఇష్టపడుతూ ఉంటారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజైన్ మార్పులతో పాటు ఫీచర్లను అప్‌డేట్ చేస్తూ టాటా మోటార్స్ ఎప్పటికప్పుడు వినియోగదారుల మనస్సును దోచుకుంటుంది. అయితే టాటా కార్ల అమ్మకాల్లో టాటా పంచ్ కారు అగ్రస్థానంలో ఉంది. టాటా మోటార్స్ ఇప్పటివరకూ 20 లక్షల ఎస్‌యూవీలను అమ్మిందంటే టాటా కార్ల క్రేజ్ మనం అర్థం చేసుకోవచ్చు. ఈ కార్లల్లో సియెర్రా, సఫారి వంటి పాత మోడల్‌లు, కొత్త మోడళ్లైన పంచ్, నెక్సాన్, హారియర్, న్యూ సఫారి వంటి కార్లు ఉన్నాయి. ఇప్పటికే టాటా కంపెనీ టాటా హారియర్,, సఫారిపై నెలాఖరు వరకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తోంది. అలాగే ప్రముఖ మోడల్స్ అయిన నెక్సాన్, పంచ్ ఈవీలపై కూడా ప్రత్యేక తగ్గింపులను ఆఫర్ చేస్తుంది. ఈ నేపథ్యంలో



### టాటా నెక్సాన్ ఈవీ

టాటా నెక్సాన్ టాటా కంపెనీకు సంబంధించిన ఒక ప్రసిద్ధ మోడల్. ఈ మోడల్ నెలవారీగా అమ్ముడవుతున్న టాప్ 10 వాహనాల్లో స్థిరంగా ఉంది. అయితే గత కొన్ని నెలలుగా నెక్సాన్ అమ్మకాల్లో తగ్గుదల కనిపించింది. ముఖ్యంగా మే 2024లో నెక్సాన్ టాప్ 10 జాబితాలో కూడా చేరలేకపోయింది. జూన్‌లో నెక్సాన్ కేవలం వైఓవై క్షీణతను చూసేటప్పుడు జాబితాలో చేరలేదు. దీంతో ఈ మోడల్‌పై కంపెనీ ప్రత్యేక తగ్గింపులను ఆఫర్ చేస్తుంది. నెక్సాన్ ఎంపవర్డ్ ఎల్ఆర్, ఎంపవర్డ్ ప్లస్ ఎల్ఆర్ డార్క్ వేరియంట్‌లపై రూ. 1.3 లక్షల విలువైన ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే ఈ మోడల్‌లోని ఇతర వేరియంట్‌లు రూ. 50,000 నుంచి రూ. 70,000 మధ్య తగ్గింపును అందిస్తుంది.

### టాటా పంచ్ ఈవీ

టాటా పంచ్ ఈవీ పరిమాణం, ఫీచర్లు, ధర, ముఖ్యంగా దాని పవర్‌ట్రైన్ ఎంపికల కారణంగా యూజర్లను అమితంగా ఆకట్టుకుంటుంది. అయితే టాటా పంచ్ సాధారణ, ఈవీ వేరియంట్‌లను టాటా మోటార్స్ జూన్ 2024లో 18,238 యూనిట్లను విక్రయించింది. అంటే దాదాపు ఈ మోడల్ 66 శాతం వైవై వృద్ధిని సాధించింది. దీంతో అమ్మకాలను పెంచుకునేందుకు టాటా మోటార్స్ టాటా పంచ్ ఈవీపై రూ. 10,000 నుంచి రూ. 30,000 మధ్య తగ్గింపులను అందిస్తుంది. టాటా పంచ్ ఈవీ ధరలు రూ. 10.98 లక్షల నుంచి మొదలవుతాయి. అలాగే ఈ కారు మొత్తం 20 వేరియంట్స్‌లో అందుబాటులో ఉన్నాయి

## ఈ-పోర్టల్‌లో సమస్యలు..
## సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్న టాక్స్ పేయర్లు..!

గత ఆర్థిక సంవత్సరా (2023-24)నికి ఐటీ రిటర్న్ దాఖలు చేయడానికి తుది గడువు ఈనెల 31తో ముగుస్తుంది. పన్ను చెల్లించే వారు ఐటీ రిటర్న్స్ (ఐటీఆర్) దాఖలు చేయడానికి మరో కొన్ని రోజుల సమయం మాత్రమే మిగిలింది. ఈ నెలాఖరు తర్వాత ఐటీఆర్ ఫైల్ చేస్తే మాత్రం.. పెనాల్టీలు చెల్లించాల్సి ఉంటుందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) తెలిపింది ఐటీఆర్ ఫైలింగ్ తేదీ దగ్గర పడుతున్నా కొద్దీ.. ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు, ఇతర ఇబ్బందులు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. కనుక గడువు తేదీలోపు మీరు ఐటీఆర్ ఫైలింగ్ పూర్తి చేయాలని, తద్వారా సమస్యలను తప్పించుకోవాలని అంటున్నారు. ఇన్‌కం టాక్స్




వెబ్‌సైట్‌లో లాగిన్ అయిన ఈ -ఫైలింగ్ పోర్టల్‌లో డిటైల్స్ అప్ డేట్ చేస్తున్నప్పుడు పన్ను చెల్లింపుదారులు తమ సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేస్తున్నారు. ఇప్పటికీ ఐటీఆర్ ఫైల్ చేయకుంటే.. గడువు లోపు ఆదాయం పన్ను విభాగం వెబ్ సైట్ పని చేస్తుందా..? లేదా..? అనే విషయాన్ని చెక్ చేసుకోవాలని అంటున్నారు. ఐటీఆర్ ఫైల్ చేస్తున్నప్పుడు ఇన్ కం టాక్స్ పోర్టల్ నెమ్మదిగా పని చేస్తుందనుకోండి.. అప్పుడు ఐటీఆర్ ఫైలింగ్ పూర్తి కావడానికి ఒక ఏదాది టైం పడుతుందని, పలు సాంకేతిక అంశాలతో ఆ వెబ్ సైట్ మరింత నెమ్మదిగా పని చేస్తుందని పలువురు టాక్స్ పేయర్లు తెలిపారు. కనుక ఐటీఆర్ ఫైల్ చేసే ప్రతి ఒక్కరూ బ్రౌజర్ క్యాచె క్లీన్ చేసి తిరిగి ఐటీఆర్ ఫైలింగ్ ప్రక్రియ చేపట్టాలని చెబుతున్నారు. అప్పటికీ పలు సమస్యలు తలెత్తితే మీ పాన్ నంబర్, మొబైల్ నంబం వివరాలను orm@cpc.incometax.gov.in లో నమోదు చేస్తే ఆదాయం పన్ను విభాగం టీం మిమ్మల్ని సంప్రదించి, సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తుందని ఆదాయం పన్ను విభాగం అధికారులు చెబుతున్నారు.

## టీమిండియా కొత్త బౌలింగ్ కోచ్ గా జహీర్ ఖాన్..?

ప్రస్తుతం భారత క్రికెట్ లో అనేక పరిమణామాలు శరవేగంగా జరుగుతున్నాయి. టి20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత టీమిండియా హెడ్ కోచ్ గా ఉన్న రాహుల్ ద్రావిడ్ తన బాధ్యతల నుంచి విరమించుకున్నారు. గత కొద్ది కాలం ముందే ఆయన పదవీకాలం ముగిసినప్పటికీ టి20 వరల్డ్ కప్ దృష్ట్యా అతని పోస్టింగ్ సమయాన్ని మరింతగా పొడిగించారు. ఇకపోతే తాజాగా టి20 వరల్డ్ కప్ విజయం తర్వాత రాహుల్ ద్రావిడ్ సంతోషంగా హెడ్ కోచ్ పోస్ట్ నుంచి బయటికి వచ్చేసారు. ఇక ఈ పదవి కోసం బిసిసిఐ చాలా కాలం నుంచి అధికారిక ప్రటన విడుదల చేసింది. అప్పుడు నుంచి అనేక పేర్లు బయటకు వస్తూనే ఉండగా.. చివరికి టీమిండియా మాజీ ప్లేయర్ డేరింగ్ పర్సన్ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్ గా నియమితులయ్యాడు. ఈ విషయాన్ని తాజాగా బీసీసీఐ సెక్రెటరీ జైషా కోచ్ పదవి సంబంధించిన అనౌన్స్మెంట్ చేస్తూ ఓ పోస్ట్ చేశాడు. గౌతమ్ గంభీర్ కు బిసిసిఐ నుండి అన్ని విధాలుగా సహకారం లభిస్తుందని ఆయన తెలిపాడు. ఇకపోతే గంభీర్ నియామకం చేసే



ముందు రోజే రాహుల్ ద్రావిడ్ ను పొగడ్తలతో ముంచేశాడు కెప్టెన్ రోహిత్. దీంతో కొత్త హెడ్ కోచ్ సమయం ఆసన్నమైందని అందరికీ అర్థమైంది. అందుకు తగ్గట్టుగానే.. గంటల వ్యవధిలోని బిసిసిఐ నుండి అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చింది. అలాగే హెడ్ కోచ్ తో పాటు మొత్తం కోచింగ్ స్టాఫ్ ను మార్చాలని బోర్డు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం గౌతమ్ గంభీర్ కు ఆప్షన్స్ ఇచ్చిందని సమాచారం. ఇందులో భాగంగానే గౌతం కోల్కత్తా నైట్ రైడర్స్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయక్ ను టీమిండియా కోచింగ్ స్టాఫ్ లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇకపోతే ముఖ్యంగా బౌలింగ్ కోచ్ పదవికి భారత మాజీ ఆటగాడు లెజెండ్ జహీర్ ఖాన్ ను తీసుకురావడానికి డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ విషయం సంబంధించి జహీర్ ఖాన్ కూడా బౌలింగ్ కోచ్ రేసులో ఉన్నట్లుగా అర్థమవుతుంది. జహీర్ ఖాన్ టీమిండియాకు సేవల అందించేందుకు సుముకతగా ఉన్నట్లు సమాచారం. అయితే ఈ పదవికి టీమిండియా మాజీ ఆటగాడు లక్ష్మీపతి బాలాజీని కూడా తీసుకోవాలని కొందరు బోర్డు పెద్దలు భావించారట. దింతో ఇప్పుడు చివరికి బాలాజీ లేదా జహీర్ ఖాన్ ఎవరో ఒకరు టీమిండియా శ్రీలంక సిరీస్ కు వెళ్లేముంది డిసైడ్ కానుబోతున్నారు. చూడాలి మరి చివరికి కొత్త బౌలింగ్ కోచ్ గా ఎవరు వస్తారు అన్నది.

## కోహ్లీ పాకిస్థాన్‌కు వస్తే
## భారత్‌నే మర్చిపోతాడు: షాహిద్ అఫ్రిది

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక్కసారి పాకిస్థాన్‌కు వస్తే భారత్‌లో ఉన్న సౌకర్యాలనే మర్చిపోతాడని ఆదేశ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది అన్నాడు. పాకిస్థాన్‌లో విరాట్ కోహ్లీకి చాలా మంది అభిమానులన్నారని తెలిపాడు. పాకిస్థాన్‌లో విరాట్ కోహ్లీ ఆటను చూసేందుకు అభిమానులతో పాటు తాము ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని షాహిద్ అఫ్రిది చెప్పుకొచ్చాడు. 2008లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు పాకిస్థాన్‌లో పర్యటించలేదు. ఇరు దేశాల మధ్య నెలకొన్న సరిహద్దుల ఉద్రిక్తతల నేపథ్యంలో క్రికెట్ సంబంధాలు తెగిపోయాయి. 2008లో ధోనీ సారథ్యంలోని టీమిండియా చివరిసారిగా పాకిస్థాన్‌లో పర్యటించింది.



అప్పటి నుంచి ఇరు దేశాలు ఐసీసీ టోర్నీల్లో మాత్రమే తలపడుతున్నాయి. భారత్ వేదికగా జరిగిన ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ బరిలోకి దిగింది. కానీ భారత జట్టు మాత్రం తమ ఆటగాళ్లకు సరైన భద్రత లభించదని పాకిస్థాన్‌లో పర్యటించడం లేదు. అంతేకాకుండా భారత ప్రభుత్వం కూడా పాక్‌లో పర్యటించేందుకు అనుమతివ్వలేదు. దాంతోనే పాకిస్థాన్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2023లో తమ మ్యాచ్‌లను భారత్ తటస్థ వేదికగా ఆడింది. ఈ టోర్నీని పీసీబీ అధికారులు హైబ్రీడ్ మోడల్‌లో నిర్వహించారు. శ్రీలంక వేదికగా భారత్ మ్యాచ్‌లను నిర్వహించిన పీసీబీ.. మిగతా మ్యాచ్‌లను పాక్‌లో జరిపింది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జరగనుంది. ఈ టోర్నీకి సంబంధించిన డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను ఇప్పటికే ఐసీసీ అనుమతి కోసం పంపించింది.

## స్పోర్ట్స్

## చిక్కుల్లో పాకిస్తాన్ పేసర్ షహీన్ అఫ్రిది!



టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్ గ్రూప్ స్టేజ్ నుంచే నిష్క్రమించిన విషయం తెలిసిందే. అమెరికా, భారత్ చేతిలో ఓడిన పాక్ జట్టు ప్రదర్శనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. టోర్నీ అనంతరం కోచ్ గ్యారీ కిరిస్టెన్ కూడా పాక్ ఆటగాళ్లపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. దీంతో సెలక్షన్ కమిటీపై పీసీబీ చర్యలకు దిగింది. ఈ క్రమంలో తాజాగా పాకిస్తాన్ స్టార్ పేసర్ షహీన్ అఫ్రిది గురించి ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. పాక్ కోచ్ కిరిస్టెన్‌తో అఫ్రిది అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. కోచ్‌తో పాటు ఇతర సిబ్బందితోనూ అతడు దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. ప్రపంచకప్ సందర్భంగానే కాకుండా.. అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల సమయంలోనూ ఇలానే వ్యవహరించాడట. 'షహీన్ అఫ్రిది ప్రవర్తన సరిగా లేదని విమర్శలు వచ్చాయి. కోచ్‌లు, మేనేజ్‌మెంట్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడు. అయితే ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో చర్యలు తీసుకోలేదు. జట్టులోని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాల్సిన అవసరం ఉంది. ఇదంతా మేనేజ్‌మెంట్ బాధ్యత. అఫ్రిదిపై విచారణ ఎందుకు చేపట్టలేదో అర్థం కావడం లేదు. ఇటీవల కొందరు ప్లేయర్స్ లాబీయింగ్ ద్వారా జట్టులోకి వచ్చారు. టీ20 ప్రపంచకప్‌లో ఒక్కరు కూడా బాధ్యతతో ఆడలేదు. పీసీబీ ఛైర్మన్‌కు ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించారు' అని పాకిస్తాన్ క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఇప్పుడు అఫ్రిది చిక్కుల్లో పడ్డాడు. మరి పీసీబీ ఏ చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# మిస్టర్ బచ్చన్‌లో మరో రొమాంటిక్ సాంగ్

మిస్టర్ బచ్చన్'గా సినీప్రియుల్ని అలరించనున్నారు రవితేజ. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మించింది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వాన్ని వేగవంతం చేస్తోంది చిత్ర బృందం. ఇందులో భాగంగా బుధవారం ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. 'చిట్టిగువ్వ పిట్టలాంటి చక్కనమ్మా.. బొట్టు పెట్టి పట్టుచీర కట్టుకోమ్మా' అంటూ సాగిన ఈ మెలొడీ గీతానికి మిక్కీ జె మేయర్ స్వరాలు సమకూర్చగా.. సాహితీ సాహిత్యమందించారు. సాకేత్ కొమండూరి, సమీర భరద్వాజ్ సంయుక్తంగా ఆలపించారు. ఈ పాటలో రవితేజ, భాగ్యశ్రీ జంటగా కనిపించిన తీరు.. శేఖర్ మాస్టర్ తీర్చిదిద్దిన స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్టైలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతోన్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. త్వరలో విడుదల తేదీ ప్రకటించనున్నారు. ఈ సినిమాకి కూర్పు: ఉజ్వల్ కులకర్ణి, ఛాయాగ్రహణం: అయనంక బోస్.ల





# తంగలాన్ ట్రైలర్ విడుదల

## -ఆసక్తి రేకెత్తిస్తున్న పోరాటాలు

విక్రమ్ కథానాయకుడిగా పా.రంజిత్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'తంగలాన్'. కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే బుధవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో బ్రిటిష్ పాలనలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందించిన సంగతి తెలిసిందే. దీని కోసం అప్పటి వాతావరణాన్ని తలపించేలా ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించారు పా.రంజిత్. దాన్ని ట్రైలర్‌లో ఆసక్తికరంగా పరిచయం చేశారు. కోలార్ గనుల్లోని బంగారాన్ని వెలికి తీసేందుకు బ్రిటిష్ అధికారులు స్థానిక గిరిజనుల్ని పనిలో పెట్టుకోవడం.. అందులో ఓ గిరిజన తెగ నాయకుడిగా విక్రమ్ విభిన్నమైన లుక్‌లో కనిపించడం.. బంగారాన్ని వెలికి తీసే క్రమంలో రెండు తెగల మధ్య పోరు మొదలవడం.. ఇలా ఆద్యంతం ఆసక్తిరేకెత్తిస్తూ సాగిందీ ప్రచార చిత్రం. ఇందులో విల్లు, బరిసెలు, ఈటెలతో చేసిన యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆఖర్లో బ్లాక్ పాంథర్‌తో విక్రమ్ చేసిన ్ ÷ట్ అన్నీ అలరించాయి. 'చావుని ఎదురించే వాళ్లకు మాత్రమే ఇక్కడ జీవితం' అంటూ ట్రైలర్ ఆఖర్లో విక్రమ్ చెప్పిన డైలాగ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా ఆగస్టులో థియేటర్లలోకి రానున్నట్లు ప్రచారం వినిపిస్తోంది.

# జీవితాలను నాశనం చేసే వ్యక్తి త్రివిక్రమ్ : సినీ నటి పూనం కౌర్




టాలీవుడ్ స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది సినీ నటి పూనం కౌర్. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా త్రివిక్రమ్‌పై పూనం విరుచుకుపడిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అతడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ మధ్య తెలుగు యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు చిన్న పిల్లల విషయంలో అమ్మాయిల విషయంలో సెక్స్‌వల్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై బుధవారం తెలంగాణ పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. అయితే ఈ చిన్నపిల్లలతో పాటు ఆడపిల్లలపై ఇలాంటి వ్యాఖ్యలు కొత్తేమి కాదని ఇంతకుముందు కూడా తెలుగు హీరోలు కూడా ఇలాంటి చేశారని సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చ జరిగింది. అయితే ఇందులో త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన జల్సా సినిమాపై కూడా ప్రస్తావన వచ్చింది. జల్సా సినిమాలో పవన్ కళ్యాణ్ ఒక డైలాగ్ చెబుతాడు. పడుకోని ఉన్న అమ్మాయిని రేప్ చేస్తే ఆనందం ఏముంటుంది.. పరిగెత్తించి పరిగెత్తించి చేయాలి అనే డైలాగ్ ఉంటుంది. ఈ వ్యాఖ్యలపై రీసెంట్‌గా పూనం ఎక్స్‌లో స్పందిస్తూ.. త్రివిక్రమ్ నుంచి ఇంతకన్నా మంచి డైలాగ్స్ ఆశించడం తప్పే అవుతుంది అని తెలిపింది. దీనికి ఒక నెటిజన్ కౌంటర్ ఇస్తూ.. త్రివిక్రమ్ మీద మీకున్న ద్వేషాన్ని సోషల్ మీడియాలో చెప్పకండి అందరికి తెలుగు త్రివిక్రమ్ టాలెంట్ ఏంటో అని పెట్టాడు. ఈ కామెంట్‌కు గట్టి కౌంటర్ ఇచ్చింది పూనం కౌర్. త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఎంటో నాకు తెలుసు. మగవారి ఇగో కోసం ఆయన సపోర్ట్ చేస్తారని కూడా తెలుసు. నీవు నీ అనుభవంతో మాట్లాడుతుంటే.. నేను నా అనుభవంతో మాట్లాడుతున్నాను. ఇతరుల జీవితాలను త్రివిక్రమ్ నాశనం చేస్తారు. ఒకసారి త్రివిక్రమ్ దగ్గరకు వెళ్లి తనకు ఆయన ఏం చేశాడో, వేరే వాళ్ల చేత ఏం చేయించాడో ఆయన్నే అడగండని మరోసారి ఫైర్ అయింది.



# రిలీజ్‌కు ముందు పుష్ప-2 సంచలనాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఆగస్టులో రావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తూ.. డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. కాగా ఇప్పుడు పుష్ప 2 హిందీ వెర్షన్ నాన్ థియాట్రికల్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. తమిళ నిర్మాత కేఈ జ్ఞావవేళ్ రాజా ఈ మూవీ నాన్ థియాట్రికల్ రైట్స్ రూ.260 కోట్ల భారీ మొత్తం పలికాయి. సింగిల్‌గా లేదా మల్టీ లాంగ్వేజ్ పరంగా చూసుకున్నా నాన్ థియాట్రికల్ రైట్స్ విషయంలో ఈ ఫిగర్ ఇండియన్ సినీ చరిత్రలోనే అతి పెద్దదని చెప్పారు. ఇప్పుడీ కామెంట్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాయి. ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ షురూ చేసిన బన్నీ టీం.. పుష్ప పుష్ప సాంగ్ లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. మరోవైపు రెండో సాంగ్ సూసేకి కూడా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తోపాటు వేల సంఖ్యలో రీల్స్ నెట్టింట సందడి చేస్తున్నాఇ. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# వచ్చే నెలలో వస్తోన్న విజయ్ తుఫాన్



విజయ్ ఆంటోనీ నటిస్తున్న తాజా చిత్రం 'తుఫాన్'. ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ లో ఈ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. ఆగస్టు 2న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ఈ రోజు ప్రకటించారు. 'తనను చిన్న చూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది. ఓ దీవి నేపథ్యంగా సాగే ఈ సినిమా షూటింగ్ ను అండమాన్, డయ్యూ డామన్ లలో చిత్రీకరించాం. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలకు, ట్రైలర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాకు కూడా ఇదే పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని నమ్ముతున్నాం' అని మేకర్స్ అన్నారు. విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్, శరణ్య పొన్వన్నన్, తలైవాసల్ విజయ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అచ్చు రాజమణి, విజయ్ ఆంటోనీ.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**